


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 19 ఆగస్టు 2025 15 పేజీలు


## యూరియా సరఫరాపై కలెక్టర్లు

# ప్రత్యేక దృష్టి సారించాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయం
- రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి
- పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు
- యూరియా, ఎరువుల లభ్యతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యతపై (మిగతా 2లో)












## వరదలో కొట్టుకుపోతున్నా.....

# పిల్లలు జాగ్రత్త...!!

- అర్ధరాత్రి భర్తకు ఫోన్ చేసి చెప్పిన భార్య
- అంతలోనే ఫోన్ స్విచ్ ఆఫ్
- మహారాష్ట్రలో నీటి ప్రవాహంలో జగిత్యాల వాసుల గల్లంతు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల టిఆర్‌నగర్‌కు చెందిన సలీంకు ఆదివారం అర్ధరాత్రి తన భార్య అఫ్రీన్ నుండి ఫోన్ వచ్చింది. మహారాష్ట్రలో ఓ బాబా దగ్గరికి వెళ్లిన భార్య అక్కడి విశేషాలు చెపుతుందని ఫోన్ లిఫ్ట్ చేసిన భర్త సలీంకు అతని భార్య అఫ్రీన్ పిడుగు లాంటి వార్త చెప్పింది. మేమంతా ఇక్కడి వరద ప్రవాహంలో కొట్టుకుపోతున్నాం... పిల్లలు జాగ్రత్త అని చెప్పి ఫోన్ కట్ చేసింది. భర్త రోధిస్తూ తిరిగి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. మహారాష్ట్రలో జగిత్యాల జిల్లాకు చెందిన ముగ్గురు మహిళలు నీటి ప్రవాహంలో గల్లంతు కావటంతో వారి ఆచూకి కోసం కుటుంబ సభ్యులు ఎదిరి చూస్తున్నారు. జగిత్యాల పట్టణం టీఆర్‌నగర్‌కు చెందిన హసీనా, సమీనా, అఫ్రిన్ అనే ముగ్గురు మహిళలతో పాటు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన సోయేబ్ అనే వ్యక్తి నలుగురు బస్సులో మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ముక్‌తాడ్ తాలూక (మిగతా 2లో)

## ఉద్యోగం కోసం

# ఆత్మహత్యాయత్నం

### - పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో ఘటన



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

తన తండ్రి ఉద్యోగాన్ని తనకు కల్పించాలంటూ చాలా కాలంగా వేడుకుంటున్న ఓ యువకుడు, నిరాశకు గురై జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటన సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో చోటుచేసుకుంది. కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం జరుగుతుండగా పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం, కిష్టంపేట గ్రామానికి చెందిన బండి సతీష్ అనే యువకుడు కలెక్టర్ శ్రీహర్ష సమక్షంలోనే పురుగుల మందు తాగేం దుకు ప్రయత్నించాడు. గమనించిన కలెక్టరేట్ సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకున్నారు. కిష్టంపేట ఉన్నత పాఠశాలలో తాత్కాలిక స్వీపర్‌గా పనిచేసిన సతీష్ తండ్రి విధి నిర్వహణలో పాము కాటుకు గురై మరణించారు. అప్పటి నుంచి తండ్రి (మిగతా 2లో)

## "ఛాయాచిత్ర" హారతి....

# "శతమానం" భవతి....

### నేడు "ప్రపంచ ఫోటోగ్రఫీ" దినోత్సవం

**సూర్య రామడుగు**

అందమైన అద్భుతమైన సన్నివేశాలు కెమెరాలో భద్రపరిస్తే జీవితకాలం పదిలంగా ఉంటాయి. నాటి జ్ఞాపకాలను ఎల్లప్పుడు తనివి తీర వీక్షించుకునే అవకాశాన్ని ఇచ్చేవి. ఫోటో అపరూప బంధాలను మధురమైన క్షణాలను అజరామరం చేయడమే కాదు చరిత్రను మేలుకొలిపే శక్తి ఫోటోలకు ఉంది. దృశ్యం క్షణకాలంలో చెరిగిపోతుంది. ఆదృశ్యాన్ని బంధీ చేసేది మధుర స్మృతులను శాశ్వతంగా నిలిపేది ఫోటోగ్రఫీ.







2లో



## ఎగువ మానేరుకు

# జలకళ

- భారీగా ఇన్ ఫ్లో.. 29 ఫీట్లకు చేరిన నీటిమట్టం

**సూర్య గంభీరావుపేట**

2లో

# "ఛాయాచిత్ర" హారతి.... "శతమానం" భవతి....



సూర్య రామడుగు

ఏ శుభకార్యమైన కెమెరా లేకుండా జరుపుకోవడం అనేది ఊహించని విషయమే. ఫోటోగ్రఫీ నాటి నుండి నేటి వరకు అనేక ఆధునిక పోకడలను సొంతం చేసుకుంది. కెమెరాకు దాదాపు 186 సంవత్సరాలు నిండాయి. ఎన్నో ఏళ్ల క్రితం ప్రారంభమైన ఛాయాచిత్ర ప్రస్థానం ఎన్నో మార్పులు తెచ్చింది. ప్రతి ఏడాది ఆగస్టు 19 న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన దాసరి మల్లేష్ ఉద్యోగరీత్యా పోలీస్ కానిస్టేబుల్.. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్లో విధులు నిర్వహిస్తున్నారు. వృత్తిరీత్యా పోలీస్ అయినప్పటికీ ఫోటోగ్రఫీ అంటే చాలా ఇష్టం మహిమల కేదార్ రెడ్డి ఫోకస్ శ్రీనివాస్ మనిషా వేణుల వద్ద ఆర్ట్ ఫోటోగ్రఫీ పైన అనేక విషయాలు నేర్చుకున్నాడు. అనేక వర్క్షాప్లకు వెళ్లి ఆర్ట్ ఫోటోగ్రఫీ పైన మెళకువలు నేర్చుకున్నారు. ముఖ్యంగా సంస్కృతి సంప్రదాయాల పైన ప్రకృతి గిరిజన జీవన శైలి చిత్రాలు తీయడమంటే ఇతనికి చాలా ఇష్టం.. ఇటీవల పెద్దాపూర్ జాతర మల్లన్న బోనాలు కొమరవెల్లి జాతర శివశక్తుల చిత్రాలు వైవిద్యంగా తనదైన శైలిలో ఛాయాచిత్రంలో బంధించారు. ఇటీవల జరిగిన జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీటిలో ఫోటోగ్రఫీ విభాగంలో మూడో బహుమతి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఆర్ఐ డి శ్రీధర్ రెడ్డిఆర్ఐ రజినీకాంత్ అడ్మిన్ ఆర్ఎస్ఐ తిరుపతి తోపాటు పోలీసు సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు..



# యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

(మొదటి పేజి తరువాయి)

అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఎప్రిల్ లో 1.7, మే లో 1.6, జూన్ లో 1.7, జులైలో 1.6, ఆగస్టులో 1.7 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కేటాయించి, ఎప్రిల్ లో 1.21, మేలో 0.88, జూన్ లో 0.98, జులై లో 1.43, ఆగస్టులో 0.82 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేసిందని అన్నారు. ప్రస్తుత నిల్వలపై పటిష్టమైన పర్యవేక్షణ ఉండాలని, హోల్ సేల్, రిటైల్ డీలర్లు, సహకార సంఘాల గోదాములలో రోజువారి యూరియా స్టాక్ ను పర్యవేక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ నుండి వచ్చే %ఖనివం% వివరాలను జిల్లా స్థాయిలో సమన్వయం చేసుకొని మండలాల వారీగా అవసరానికి అనుగుణంగా కేటాయింపు చేయాలని కలెక్టర్లకు సూచించారు. యూరియా సరఫరాలో చిన్న, సన్నకారు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని, పెద్ద రైతుల అవసరాలకు విడతల వారిగా సరఫరా చేసే అవకాశాలను పరిశీలించాలని అన్నారుమన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ అశ్విని తానాజీ వాకడే, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

**- వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

అనంతరం వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏఈవోలు క్లస్టర్ స్థాయిలో ఎరువుల నిల్వలను, అమ్మకాలను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. ఎక్కడైతే నిల్వలు ఉండవో అక్కడ ఉన్న రైతులను స్థానిక నిల్వలు ఉన్న మరో ఎరువుల దుకాణంలో కొనుగోలుకు సూచించాలని ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను ఎంపీడీవోలు, ఏఈవోలు పరిశీలించాలని అన్నారు. ప్రైవేటు ఎరువుల దుకాణాలపై నిఘా ఉంచాలని, వాటి అమ్మకాల రిజిస్టరు తనిఖీ చేయాలని అన్నారు. ఎరువుల స్టాక్ వచ్చే సమాచారాన్ని వాళ్లకు తెలియజేయాలని సూచించారు. నానో ఎరువుల వినియోగం పై అవగాహన కల్పించాలని తెలిపారు.

# చినుకు పడితే చిత్తడే...!

## - అధ్వానంగా మారిన లింగన్నపేట రహదారి
## - గుంతలతో వాహనదారులకు ఇబ్బందులు

సూర్య గంభీరావుపేట

చినుకు పడితే చాలు రోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. గంభీరావుపేట మండలం లింగన్నపేట బస్టాండ్ చౌరస్తాలో రహదారి పూర్తిగా గుంతలమయంగా మారింది. గుంతలలో నీరు నిలిచి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని స్థానిక ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.



# గొల్లపల్లిలో అక్రమ ఇసుక రవాణా పట్టివేత

సూర్య కరీంనగర్



కరీంనగర్ రూరల్ పీఎస్ పరిధిలోని గొల్లపల్లి శివారులో వాగు నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ట్రాక్టర్లలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు. దాసరి సంపత్ (40), పల్లపు కనుకయ్య (28) ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తుండగా వాహనాలతో పాటు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి కోర్టుకు పంపినట్లు ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు. ఇకపై ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఫ్లైఓవర్‌పై లారీ ఢీకొని వ్యక్తి మృతి

సూర్య కరీంనగర్



కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం చకుంట గ్రామానికి చెందిన అస్తపురం రవి (37) ఫ్లైఓవర్‌పై నడుచుకుంటూ వెళుతుండగా, ట్యాంకర్ లారీ అతి వేగంగా వచ్చి ఢీకొట్టింది. తీవ్రగాయాలవల్ల అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటనపై కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వరదలో కొట్టుకుపోతున్నా..

# పిల్లలు జాగ్రత్త...!!

(మొదటి పేజి తరువాయి)

దెగ్లూర్ గ్రామాని వెళ్లారు. ఆదివారం రాత్రి బస్సు దొరకక పోవటంతో కారు మాట్లాడుకుని తిరుగు ప్రయాణం కాగా దెగ్లూర్ సమీపంలోని 30 కిలోమీటర్ల దూరంలో రాత్రి ఒంటి గంట సమయంలో వరద నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. గల్లంతైన వారిలో సోయేబ్ బయటపడగా ముగ్గురు మహిళలు కారులోనే కొట్టుకుపోయారు. కారులో డ్రైవర్‌తో సహ ఏడుగురు ప్రయాణిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే మహిళల ఆచూకి దొరకక పోవటంతో జగిత్యాల టీఆర్‌నగర్‌లో విషాదం నెలకొంది. తమ వారి రాకకోసం కుటుంబ సభ్యులు ఎదిరి చూస్తున్నారు. గల్లంతైన వారు అంతా దగ్గరి సమీప బంధువులు. సమాచారం అందుకున్న మహిళల కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకున్నారు.

# ఎగువ మానేరుకు జలకళ

సూర్య గంభీరావుపేట



గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు జలాశయం జలకళను సంతరించుకుంది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు మెదక్ జిల్లా కూడ వెల్లి వాగు, కామారెడ్డి జిల్లా పాల్వంచ వాగు ఉధృతంగా ప్రవహించటంతో జలాశయానికి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. పూర్తిస్థాయి నీటిమట్టం 31 ఫిట్లు కాగా సోమవారం సాయంత్రం వరకు 29ఫిట్లకు చేరింది. మరో 2 ఫిట్లు నీరు వచ్చి చేరితే మానేరు మత్తడి దూకే అవకాశం ఉంది. ఎగువనుండి జలాశయానికి 1080 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

# ఉద్యోగం కోసం ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజి తరువాయి)

ఉద్యోగాన్ని తనకు ఇవ్వాలని సతీష్ అనేకసార్లు అధికారులను వేడుకున్నా ఫలితం లేకపోవడంతో మనస్తాపానికి గురై ఈ చర్యకు పాల్పడినట్లు తెలిసింది. వెంటనే అప్రమత్తమైన కలెక్టరేట్ సిబ్బంది 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి, సతీష్‌ను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

సూర్య కోనరావుపేట

కోనరావుపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను గౌడ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని నిజామాబాద్ ఎల్లమ్మ ఆలయ ఆవరణలో గౌడ సంఘం మండలాధ్యక్షుడు అబ్బసాని శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. పోరాట యోధుడు సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తామని ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు శంకర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు వెంగలి వెంకన్న గౌడ్ , తీగల రవీందర్ గౌడ్, దొంతరవేని శ్రీనివాస్ గౌడ్, ముష్ణం అంజయ్య గౌడ్, బైరగోని నందు గౌడ్, శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో అపశృతి

## - స్పృహ తప్పి పడిపోయిన బాలుడు
## - ఎమర్జెన్సీ ద్వారం వద్ద
## - సిబ్బంది లేక తాళం పగులగొట్టిన వైనం

సూర్య, వేములవాడ



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అధికంగా భక్తుల రద్దీ కారణంగా అపశృతి నెలకొంది. ఉదయం స్వామి వారి దర్శనానికి వచ్చిన వరంగల్ కు చెందిన 12 సంవత్సరాల బాలుడు 300 రూపాయల బ్రేక్ దర్శనంలో స్పృహ తప్పి పడిపోయాడు. అయితే, వెంటనే అతన్ని అత్యవసర ద్వారం తాలాన్ని పగులకొట్టి ఆస్పత్రికి తరలించారు. దేవస్థానంలో దాదాపు 400 మంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తుండగా, ఎమర్జెన్సీ తాళం దగ్గర ఒక్కరు ఉండకపోవడం గమనార్హం.

# ఆలయ అభివృద్దే లక్ష్యంగా పని చేయాలి

**- మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ**

**- నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారోత్సవంలో కవ్వంపల్లి హితవు**

**సూర్య,ఇల్లంతకుంట**

మండలంలోని అనంతగిరి గ్రామంలోని శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయ అభివృద్దే లక్ష్యంగా నూతన పాలకవర్గం కృషి చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. సోమవారం అనంతగిరి శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయ నూతన చైర్మన్‌గా కోలపురి అంతగిరి, సభ్యులుగా గొట్టపర్తి ముత్యం, చెన్ని పోచవ్వ, కుంబం ముత్తయ్య, మిరిదొడ్డి శంకరయ్య, ఎల్కపల్లి మల్లయ్య, పల్లె తిరుపతిరెడ్డిల ప్రమాణస్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త పాలవర్గం ఆలయ అభివృద్ధి, భక్తులకు సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎంతో మహిమగలఈ ఆలయానికి చుట్టుపక్కల మండలాలను భక్తులు ఇక్కడి వస్తుంటారని, భక్తులు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యానికి గురికాకుండా వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఆలయం ఇప్పటికే అభివృద్ధి చెందాల్సి ఉండేదని, అయితే ఈ ప్రాంతం ముంపునకు గురికావడం, ఆలయానికి కమిటీ లేకపోవడం వంటి కారణాలతో



అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఆలయ అభివృద్ధికి ఎవరేమీ చేయకున్నా ప్రభుత్వం మాత్రం అండగా ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పాలకవర్గ సభ్యులంతా సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధి, వసతుల కల్పనకు అవసరమైన నిధుల సమీకరణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రిని కలిసి నివేదిస్తామని, జిల్లాస్థాయిలో కలెక్టర్ సహాయాన్ని కోరతామని ఆయన పేర్కొన్నారు. ఆలయ చైర్మన్ ,సభ్యులు భక్తులకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటూ ఆలయ అభివృద్ధి తోడ్పడతారని, అభిలషిస్తూ నూతన పాలకవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

**- పూర్ణకుంభంతో స్వాగతం**

ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలతోపాటు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి మారుతీరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకట రమణా రెడ్డి, గుడిసె అయిలయ్య యాదవ్, ఇల్లంతకుంట ప్యాక్స్ మాజీ చైర్మన్ ఐరెడ్డి మహేందర్ రెడ్డి,ఏ ఎం సి వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,డైరెక్టర్లు రజనీకాంత్,జిల్లా, నియోజకవర్గ నాయకులు పసుల వెంకటి, జువ్వాడి మన్మోహన్, ఆనంద్ రెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యాక్షురాలు తీగల పుష్పలత,మండల అధ్యక్షురాలు జ్యోతి, విజయలక్ష్మి, పలు గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల భూకబ్జాలపై కలెక్టర్ మౌనం

**- కలెక్టరేట్ ముట్టడిస్తామని బిజెపి హెచ్చరిక**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో భూకబ్జాలపై జిల్లా కలెక్టర్ మౌనంగా ఉండడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డిబోయిన గోపి అసహనం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వెంటనే భూకబ్జాలపై చర్యలు తీసుకోకుంటే కలెక్టరేట్ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, సిరిసిల్ల నియోజకవర్గంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం, కేటీఆర్ అనుచరులు 2000 నుండి 3000 ఎకరాల వరకు భూములను కబ్జా చేసుకున్నారని ఆరోపించారు. జిల్లా




కలెక్టర్ చిన్నా చితక వ్యక్తులపై మాత్రమే చర్యలు తీసుకుంటూ, పెద్ద పెద్ద నాయకులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని రెడ్డిబోయిన గోపి తీవ్రంగా ఆక్షేపించారు.ముస్తాబాద్ మండలంలోని 410, 608 సర్వే నంబర్లలో 100 ఎకరాలు కబ్జా గురైందని, 410 సర్వే నంబర్లలో మరో 50 ఎకరాల్లో స్టోన్ క్రషర్ నడుస్తోందని వివరించారు. సిరిసిల్ల కొత్తచెరువు డీసీఎంహెచ్ఓ పరిధిలో ఎంత భూమి కబ్జా గురైందో కలెక్టర్ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ సిరిసిల్ల మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్నప్పటికీ, పట్టణంలో అనేక అక్రమ లేఅవుట్లు జరుగుతున్నాయన్నారు. వాటిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. జిల్లాలో ఎన్ని ఎకరాలు కబ్జా గురయ్యాయి? ఎంత భూమి రికవరీ చేశారు? ఎంత అసైన్డ్ ల్యాండ్ మిగిలి ఉంది అన్న వివరాలను కలెక్టర్ వెంటనే బయట పెట్టాలని గోపి డిమాండ్ చేశారు.వెంటనే సమాధానం ఇవ్వకపోతే బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిస్తాం అని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడెపు రవీందర్, బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్‌తోపాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా కంటి వైద్య శిబిరం

**సూర్య వేములవాడ**

వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో వేములవాడ రాజన్న లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 30-40 మందికి కంటి వైద్య పరీక్షలు చేయగా, 6 మందిని ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. ఆపరేషన్ చేయించుకునే వారికి అవసరమైన ఔషధాలను ఉచితంగా అందజేయనున్నట్టు రాజన్న లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోలిపాక నరసయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో బీపీ, షుగర్, డయాబెటిస్, థైరాయిడ్ వంటి సమస్యలపై ప్రత్యేక వైద్య శిబిరాలు, ముఖ్యంగా మహిళల ఆరోగ్య పరిస్థితులపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రాణాంతక వ్యాధి అయిన క్యాన్సర్‌పై కూడా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు జాగృతి కల్పించడానికి లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. సేవాభావంతో గ్రామాల్లో పేద, మధ్యతరగతి ప్రజల ఆరోగ్యానికి సహకరించే కార్యక్రమాల్లో యువత కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శిబిరానికి మంచి స్పందన లభించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేస్తూ, రేకుర్తి కంటి దవాఖాన డాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని నరసయ్య హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈసంపల్లి శ్రీనివాస్ ట్రెజరర్ తోట శేఖర్ చార్టెడ్ అధ్యక్షుడు గోస్కుల రవి, రోమాల ప్రవీణ్, అడ్డిక జైపాల్ రెడ్డి, దాన తిరుపతి, పసుల అంజయ్య, గోపు రమేష్, సుంకరి నరేందర్ పాల్గొన్నారు.



## దేశభక్తికి నిదర్శనం నేతాజీ

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**



భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళులు అర్పించారు.వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటిష్ వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ అంటూ కొనియాడారు. నిరంకుశ బ్రిటిష్ పాలకులను ఎదిరించేందుకు తనదైన పంథాలో పోరాడిన దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు.

## చందుర్తిలో చిరుత సంచార కలకలం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక అటవీ ప్రాంతం లో చిరుత సంచారం కలకలం రేపింది. అటవీ ప్రాం తంలో గల వెంకయ్య గుండు వద్ద ఒక చెటుపై కొమ్మల మధ్య మేక చనిపోయి ఉండడంతో అటువైపు వెళ్లిన గొర్ల కాపరులు అది చూసి చిరుత పులి సంచరించి మేకను చంపిందని స్థానికులకు సమాచారం ఇవ్వగా స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు ఆ ప్రాంతానికి వెళ్లి చూడ గా చెట్టు కొమ్మల మధ్య ఉన్న మేకను గమనించి మేక శరీరంపై ఎలాంటి గాయాలు లేకపోవడంతో చనిపోయిన మేకను ఎవరో చెట్టు కొమ్మల మధ్య వేశారని చిరుత చంపినట్లయితే మేక శరీరంపై గాయాలు ఉంటాయని చిరుత సంచరించిన ఆనవాలు ఏమాత్రం లేవని ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు తెలిపారు.

## పేదవాడి స్ఫూర్తి పౌరుషాల కీర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- తీగల శేఖర్ గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తీగల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలో పాపన్న గౌడ్ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి రాజు, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు,దొరల అరాచకాలను మొగలా యి దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు టీడీపీ వేములవాడ నియోజకవర్గ అడహాక్ కమిటీ సభ్యులు మోతె రాజిరెడ్డి, సీనియర్ నాయ కులు మిద్దె ప్రకాష్,ఆరె మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఎన్నికలపై స్టే ఎత్తివేత

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సిరిసిల్ల పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలపై విధించిన స్టేను సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా న్యాయస్థానం ఎత్తివేసింది. గత నెలలో సిరిసిల్ల పద్మశాలి సంఘం ఎన్నికలను సవాలు చేస్తూ కొంత మంది న్యాయస్థానాన్ని ఆశ్రయించగా ఎన్నికలపై స్టేటస్కో విధిస్తూ గత నెల 25న న్యాయస్థానం తీర్పు చెప్పింది. అయితే సోమవారం పద్మశాలి సంఘం పక్షాన కౌంటర్ దాఖలు చేయడంతో స్టే ఎత్తివేస్తూ న్యాయస్థానం నిర్ణయం తీసుకుంది. కాగా ఈ కేసుపై ఈనెల 28న జిల్లా న్యాయస్థానంలో వాదనలు జరగనున్నాయి.కోర్టు స్టేటస్కో ఎత్తివేసినప్పటికీ పద్మశాలి సంఘం ఎన్నికలు న్యాయస్థానం తుది తీర్పుకు లోబడే ఉండాలని తెలిపింది. పద్మశాలి సంఘం పక్షాన న్యాయవాదులు కోడం సురేష్, ఆడెపు వేణు, అన్నదాసు వేణులు సోమవారం న్యాయస్థానంలో కౌంటర్ దాఖలు చేశారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# జగిత్యాల
మంగళవారం 19 ఆగస్టు 2025



### సర్దార్ సర్వాయి పాపన్నకు నివాళులు
# అర్పించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

తెలంగాణ వీరత్వానికి, బహుజన రాజ్య స్థాపనకు, సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జగిత్యాల జిల్లా కేంద్రం లో గొల్లపల్లి రోడ్డు చౌరస్తా లో గల పాపన్న విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన జయంతి వేడుకలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గొప్ప వారి సేవలు స్మరించుకోవడం ద్వారా నేటి యువకులకు వారి ఆశయాలు,వారి జీవనం ఆదర్శంగా ఉంటా



యనీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం కృషి చేస్తుందని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద సైతం కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ అమలు కు ధర్నా కార్యక్రమం చేపట్టిందని అన్నారు. ముఖ్యమంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గౌడ కులవృత్తి రక్షణకై కాటమయ్య రక్షణ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ఇది ఒక గొప్ప కార్యక్రమం అన్నారు.గొల్లపెల్లి చౌరస్తాకు సర్వాయి పాపన్న చౌరస్తాగా నామకరణం చేయడం జరిగిందని అన్నారు.అన్ని వర్గాల అభ్యున్నతికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు,మాజీ లైబ్రరీ ఛైర్మన్ డా చంద్ర శేఖర్ గౌడ్,ఆల్ఫోర్స్ విద్యా సంస్థల ఛైర్మెన్,నరేందర్ రెడ్డి,గౌడ సంఘం సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మరి కొన్ని రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు - లోతట్టు ప్రాంత నివాసితులు జాగ్రత్తలు తీసుకోవాలి**
**- గోదావరి పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - అత్యవసర సమయంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి**
**- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు**

**సూర్య మెట్‌పల్లి**

జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు, వరదల నేపథ్యం లో సంబంధిత శాఖ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగడానికి వీలు లేకుండా అవసరమైన సహాయక చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు, కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కోరారు. మరి కొన్ని రోజులపాటు భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం పార్టీ కార్యాలయంలో పత్రిక ప్రకటనను విడుదల చేశారు.జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండలాలు, గ్రామాలు, గోదావరి పరివాహక ప్రాంతాల్లో, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చూసుకోవాలని కోరారు. ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. గ్రామాల్లో ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనలపై రాకపోకలను నిలిపివేయాలని దీని కోసం స్థానిక అన్ని శాఖల అధికారుల సహకారం తీసుకోవాలని పేర్కొన్నారు.అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని కోరారు. భారీ వరదల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరులు దెబ్బతినకుండా జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు వచ్చిన తర్వాత పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. రెవెన్యూ, పోలీస్ శాఖ, నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఒకవేళ ఒకేసారి కుంభవృష్టి వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో వరదలు వచ్చే అవకాశం ఉందని, తక్కువ సమయంలో ఎక్కువ వరద రానున్న నేపథ్యంలో అలాంటి ప్రాంతాలను ముందుగానే గుర్తించి అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు యంత్రాంగం సిద్ధం కావాలని సూచించారు. అంతే కాకుండా భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలు బయటకు వెళ్లకుండా ఇంట్లోనే జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్పితే బయటకు వెళ్ళకూడదని కోరారు. వరద ప్రవా హం ఉన్న వంతెనలు, కల్వర్ట్, రహదారులపై నుండి ప్రజలు దాటవద్దని, శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉం డద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్, ట్రాన్స్‌ఫర్స్ తాకవద్దని, శివారు ప్రాంతాల్లో చేపల వేటకు ఎవరు వెళ్ళొద్దని సూచించారు.



రైతులు కరెంటు బావుల దగ్గరికి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటిం చాలని, వరద నీరు వెళ్లే నాలాలు, మ్యాన్ హెూల్స్ సమీపంలోకి వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదాలు ఉంటాయని, కావున ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరిగా తీసు కోవాలని సూచించారు. వర్షాలు, వరదల వల్ల సహాయక చర్యలు చేపట్టేందుకు స్థానిక అధి,కారులు సిద్ధంగా ఉన్నారని, కానీ అన్నిటి కన్నా ముఖ్యంగా ఎవరికివారు వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అత్యవసరమైతే, ఏదైనా సంఘటన జరిగితే స్థానిక అధికారులకు సమా చారం అందించి సహాయక చర్యలు పొందాలని కోరారు.అదే విధంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుండి వస్తున్న భారీ వరద నీటి కారణంగా ప్రాజెక్టు నిండి వరద గేట్లు ఎత్తి గోదావరి నదిలోకి వదిలి పెట్టారని జిల్లాలో గోదావరి నది పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు, సామాన్య ప్రజలు గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని కోరారు.

## సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలు

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామంలో సోమవారం రోజున గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టి 375వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం అధ్యక్షులు మరి పెల్లి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ వీరత్వానికి,బహుజన రాజ్య స్థాపనకు, సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వీరుడు,ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా అన్ని వర్గాలను పాపన్న గౌడ్ ఏకం చేశారని అన్నారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల గౌడ




అధ్యక్షులు ఉత్కం సాయ గౌడ్,నాయకులు సామాల్ల వేణు,కాటిపెల్లి గంగా రెడ్డి, కొమ్ముల ఆదిరెడ్డి, కొప్పెల మహిపతి రెడ్డి,కదర్ల చంద్రశేఖర్,కొల్లూరి వేణు,కోడిపెల్లిస్వామి రెడ్డి,గౌడ సీనియర్ నాయకులు కోశాధికారి అనుపురం రమేష్ గౌడ్, గౌడ సంఘ సభ్యులు, కౌండిన్య యూత్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

**- అదనపు కలెక్టర్ బిఎస్ లత**


**సూర్య జగిత్యాల ప్రతినిధి**




ప్రజావాణి సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి.ఎస్. లత అన్నారు.సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 25 ఫిర్యాదులు, వినతులను ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్పల్లి ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు కుంగిన బ్రిడ్జిని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం తుంగురు కండ్లపెల్లి గ్రామాల మధ్యలో ఉన్న పెద్ద వాగు బ్రిడ్జి అకాల వర్షాలతో కుంగిపోగా జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ నాయకులతో కలిసి సోమవారం పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి మరమ్మతులు ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నేరెళ్ల సుమన్ గౌడ్, మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ, మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు, నాయకులు లింగన్న, రామన్న, రామచంద్రం, కొమురవెల్లి శేఖర్, శ్రీనివాస్ ఉన్నారు.

## ఘనంగా సర్దార్ పాపాన్న జన్మదిన వేడుకలు

**సూర్య కోరుట్ల రూరల్**

యూసుఫ్ నగర్ గౌడ సంగం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాపన్న గౌడ్ ఆశయాలను మరువం వద్దని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంగం పెద్దమనుషులు లుతిన్ తాజా మాజీ సర్పంచ్ తుకారాము గౌడ్ సత్యనారాయణ గౌడ్ శ్రీనివాస్, గౌడ్ కార్యదర్శి పృథ్వీ రావు, కుంట శేఖర్, పల్లి లక్ష్మణ్, వెల్లుల్ల శ్రీనివాస్, అబ్బురి బక్కయ్య, గంగాధర్, రాజాం గౌడ, సంగం సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ పంపిణీ

**సూర్య పెగడపల్లి**

మండలంలోని నామాపూర్ గ్రామ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల షూ పంపిణీ చేశారు. గ్రామా నికి చెందిన మాజీ ఎంపీటీసీ కొమరవెల్లి ఆనందం సోమవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 60 మంది విద్యార్థులకు 22 వేల విలు వగల బూట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆనందం మాట్లాడుతూ విద్యార్థులు చెడుదారులు పట్టకుండా, విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ సులోచన, ఎస్ఎంసి చైర్మన్ పాలోజి భాగ్యలక్ష్మి, మాజీ ఉపసర్పంచి పెద్ది సంతోష్, అక్షయ్ తేజ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

## -పి.ఆర్.టి.యు.టి.ఎస్ శ్రీరాంపూర్ మండల శాఖ అధ్యక్షులు ముంజాల హరికృష్ణ గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఉపాధ్యాయుల సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాలని పి ఆర్ టి యు టి ఎస్ శ్రీరాంపూర్ మండల శాఖ అధ్యక్షులు ముంజాల హరికృష్ణ గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని మల్యాల ఆదర్శ పాఠశాలలో సిపిఎస్ మహాధర్నా పోస్టర్లు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన పెన్షన్ సిస్టం సిపిఎస్ ను రద్దు చేయాలని సెప్టెంబర్ ఒకటిన పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పిలుపు మేరకు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద సెప్టెంబర్ 1న పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న మహా ధర్నాను ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ ఉపాధ్యా



యులకు పెన్షన్ హక్కు ను కాలరాస్తూ ఒకటి సెప్టెంబర్ 2004 నాడు ప్రవేశపెట్టిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమును రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో అనేక సందర్భాలలో హైదరాబాద్ , న్యూ డిల్లీ లలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రాతినిధ్యం చేయటం, ధర్నా కార్యక్రమాలు నిర్వహించటం ,ఆందోళనలు చేయటం జరిగిందన్నారు.పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ కోసం ఎన్ని ఉద్యమాలు చేసిన నేటి వరకు సిపిఎస్ రద్దు చేయలేదన్నారు. దాని రూపం మారుస్తూ యుపియస్ అనే కొత్త స్కీం పథకాన్ని ప్రారంభించారని. ఫలితంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు వృద్ధాప్యంలో పొందవలసిన పెన్షన్ దూరం చేశారన్నారు. వృద్ధాప్యంలో పెన్షన్ చాలా అవసరమని,ముఖ్య మంత్రి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సెప్టెంబర్ 2004 నుండి ప్రారంభించిన కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటిన ఇందిరాపార్క్ వద్ద భారీ నిరసన మహా ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అనుముల పోచయ్య, ఉపాధ్యక్షులు పులి శ్రీనివాస్ రెడ్డి, ఆకుల రమేష్, జిల్లా బాధ్యులు జి శ్రీనివాస్, మండల బాధ్యులు భాగ్యలక్ష్మి, జోష్ణ శ్రీ, ఉపాధ్యాయులు శ్రీధర్, సత్యనారాయణ, రాధాకృష్ణ స్నేహలత,సంధ్యారాణి రాజ్యలక్ష్మి, శ్రీరాములు, అనిల్ కుమార్, మమత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బహుజనులకు పోరాటస్పూర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

- తెలంగాణ ఉద్యమంతోనే మహనీయులు వెలుగులోకి - మహనీయుల స్పూర్తితో ఎదిగితే కుట్రలు చేస్తున్నరు
- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను చంపినట్లే తనను అంతం చేయాలని చూస్తుండ్లు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**సూర్య మంథని**

బహుజన వర్గాలకు పోరాట స్పూర్తి సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. నవాబులను ఓడించి తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మంథనిలోని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 375 ఏండ్ల క్రితమే సర్ధార్ సర్వాయి పాపన్న గొప్ప సందేశం ఇచ్చారని గుర్తు చేశారు. ఆనాడు ఖిలాసాపూర్ కేంద్రంగా పోరాటాన్ని ప్రారంభించి గోల్కొండ ఖిలా ఎక్కి రాజుల పరిపాలనను అంతమొందించి ఏడు నెలలు రాజ్యం ఏలాడని ఆయన వివరించారు. ఇక్కడ మహనీయుల చరిత్రను తెలియకుండా చేస్తున్నారని, కేంద్రంలో రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతుంటే ఇక్కడ మాత్రం రాజ్యాంగం ముట్టుకోవడం లేదన్నారు. రాజ్యాంగం అర్థం అయితే ఆ కుటుంబం పాలన సాగదనే ఆలోచనలో ఉన్నారని, అసలు రాజ్యాంగం వచ్చిందే బహుజనుల కోసమని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసమని వివరించారు. రాజ్యాంగం లేకపోవడం, స్వాతంత్ర్యం రాక పోవడం మూలంగానే ఆనాడు సర్వాయి పాపన్న ఏడు నెలలే పాలన చేశారన్నారు. ఆతర్వాత ఆయనను ఎలా చంపేశారో అదే రీతిలో తనను అంతం చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు.



మహనీయుల చరిత్ర కంటే మా కుటుంబం చరిత్రపైనే చర్చ జరుగాలనే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉందని, ఈ క్రమంలో తాను మహనీయుల వారసుడిగా ముందుకు వెళ్తేంటే కుట్రలు చేస్తున్నా రని ఆయన అన్నారు. నాలుగేం డ్లు కాద ని నలుబై ఏండ్లు అధికారంలో ఉండే దిశగా బహుజనులంతా ఆలోచన చేయాలన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను వందకు వందశాతం ముందుకు తీసుకెళ్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఈనెల 21 నుండి 23 వరకు మండల స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల స్థాయి ఎస్‌జిఎఫ్ 2025-26వ స్కూల్ గేమ్స్ ఈనెల 21 నుండి 23 వరకు స్థానిక ప్రభుత్వ జడ్పిహెచ్ ఎస్ పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సి కేంద్రంలో మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ అధ్యక్షతన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈనెల 21 నుండి 23 వరకు ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు నిర్వహించేందుకు తీర్మానించనైనదని ఆయన తెలిపారు. 21న బాలికల అండర్-14, అండర్-17 కోకో కబడ్డీ, 22 న బాలుర అండర్-14 ,అండర్-17 కోకో కబడ్డీ, 23 న బాల బాలికలకు అండర్-14 అండర్-17 అథ్లెటిక్స్ వాలీబాల్ క్రీడా పోటీలు నిర్వహించబడుతాయన్నారు. మరింత అదనపు సమాచారం కోసం పిఈటిల ఫోన్ నెంబర్ 9247683220, 8106523773,9177964751 లలో సంప్రదించాలని మండల విద్యాధికారి మహేష్ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌జిఎఫ్ మండల కార్యదర్శి బండి కుమారస్వామి, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ప్రశాంత్, మణిమాల, దుర్గాప్రసాద్, నజీమ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్
- ఘనంగా పాపన్న జయంతి వేడుకలు

**సూర్య- సుల్తానాబాద్**



సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ని పురస్కరించుకొని పట్టణంలోని పాపన్న విగ్రహం వద్ద పట్టణంలోని గౌడ సంఘం ఆధ్వ ర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్య క్షుడు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్య క్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, కాంగ్రెస్ శ్రేణులు బిరుదు కృష్ణ,మహమ్మద్ రఫీక్, రజక శ్రేణులు నిట్టూరి శ్రీనివాస్, రాజేశంలు గౌడ సంఘ నాయకులతో కలిసి పాపన్న చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు అంతటి లచ్చయ్య గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, కేక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, అంతటి సాగర్ గౌడ్, బాలసాని కరుణాకర్ గౌడ్, బత్తిని కృష్ణ గౌడ్, అనపురం శ్రీనివాస్ గౌడ్, మంద శివ గౌడ్, కొయ్యడ వెంకటేష్ గౌడ్, అంతటి శ్రీనివాస్ గౌడ్, వీరయ్య గౌడ్, పంతంగి శ్రీనివాస్ గౌడ్, పొన్న మధుకర్ గౌడ్, రమేష్ గౌడ్‌తో పాటు గౌడ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని గుర్రం పల్లి గ్రామం బడుగు బలహీన వర్గాల ఆత్మ గౌరవం సామాజిక రాజ కీయ సమానత్వం కోసం పోరాడిన స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో గౌడ సంఘం నాయకులు బుర్ర కుమారస్వామి గౌడ్, మామిడి ఓదెలు గౌడ్, మాజీ సర్పంచ్ మామిడి తిరుపతి గౌడ్, రవీందర్ గౌడ్, రాకేష్ గౌడ్, తిరుపతి గౌడ్, వినయ్ గౌడ్, రాజు గౌడ్, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో యూరియా కొరత లేదు

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలంలో రైతులకు ఎలాంటి యూరియా కొడతా లేదని అపోహలను నమ్మవద్దని మండల వ్యవసాయ అధికారి ఉమాపతి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 1320 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు.రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎకరానికి ఒక బస్తా చొప్పున పంపిణీ చేయడం జరిగినదని తెలిపారు.రైతుల అవసరానికి అనుగుణంగా యూరియా తెప్పించడం జరుగుతోందని తెలిపారు. రైతులు యూరియా కొరతపై ఎటువంటి అపోహలు నమ్మవద్దని సూచించారు.

## సింగరేణి అధికారులకు పి.ఆర్.పి. చెల్లింపుకు ఐఎన్టీయూసీ మద్దతు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పనిచేసే అధికారులకు పెండింగ్‌లో ఉన్న పి.ఆర్.పి. బకాయిలను వెంటనే చెల్లించాలని ఐఎన్టియుసి యూనియన్ జనరల్ సెక్రటరీ, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ కోరారు. ఈ సందర్భంగా అధికారులు చేస్తున్న నిరసనలకు ఆయన మద్దతు తెలిపారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న 2400 మంది అధికారులలో నిరాశక్యత ఏర్పడి అది ఉత్పత్తి, ఉత్పాదకతతో పాటు బొగ్గు రవాణాపై కూడా తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఉందన్నారు.

# ఆలూరు గ్రామ తాటి వనంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



ఆలూరు గ్రామంలోని తాటి వనంలో తొలి బహుజన మహారాజు, ప్రజల కోసం నిరంతరం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇవిఎస్ ఎన్జివో చైర్మన్ ఇరికి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధూళిమిట్ట శాసనం ఆధారంగా ఆగస్టు 18, 1650 నాడు నేటి జనగామ జిల్లా రఘునాథ్‌పలీ తాలుకా ఖిలాపూర్ గ్రామంలో పాపన్న జన్మించారని, ఆయన తండ్రి ధర్మన్న, తల్లి సర్వమ్మ అని తెలిపారు. జమీందార్లు, దొరలు, భూస్వాముల అణచివేతకు వ్యతిరేకంగా, మొఘల్ సామ్రాజ్యానికి ఎదురొడ్డి పోరాడి 1675లో స్వతంత్ర రాజ్యం ఏర్పాటు చేసిన తొలి బహుజన మహారాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్పతనాన్ని నేటి తరం విద్యార్థులు, ప్రజలు తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మారెలి చిన్న రాజిరెడ్డి, బాదే వెంకటేష్, ఈశ్వర్ నాయక్, గౌడ్ సంఘం నాయకులు ఎగోలపు సత్యనారాయణ గౌడ్, నేరేడు అంజయ్య, రాజయ్య గౌడ్, రవి గౌడ్, ఆరెలి సర్వేయర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుట్రలను తిప్పికొట్టాలి

## - అంబేడ్కర్‌ను రాజ్యాంగాన్ని అవమానించింది కాంగ్రెస్సే - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్

**సూర్య జగిత్యాల**

రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర జరుగుతుందని దాన్ని అంబేద్కర్ వాదులు తిప్పికొట్టాలని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టి అంబేద్కర్ ని రాజ్యాంగాన్ని అవమానించిన కాంగ్రెస్ పార్టీ విధానాన్ని ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ చేసిన, చేస్తున్న కుట్రలను బయట పెట్టాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ అంబేద్కర్ వాదులను కోరారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఒక వర్గం మెప్పుకోసం అత్యధిక సార్లు సవరించి అంబెద్కర్‌ను రాజ్యాంగాన్ని అవమానించింది కాంగ్రెస్ పార్టీయేనని 1962లో భారత పార్లమెంటుకు జరిగిన ప్రత్యక్ష ఎన్నికల్లో అంబేద్కర్‌పై నెహ్రూ ఇంట్లో పనిమనిషిని పోటీకి దింపి అంబెద్కర్‌కి వ్యతిరేకంగా ప్రచారం చేసి ఎన్నికల్లో ఓడగొట్టి అడుగడుగునా అవమానించిన నీచమైన చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో 370 ఆర్టికల్, 35(A), మైనారిటీ కమిషన్, వక్ఫ్ బోర్డు లాంటి అంశాలు లేవని అన్నారు. 1975లో భారత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ



ఎమర్జెన్సీ విధించి ఎలాంటి క్యాబినెట్ ఆమోదం లేకుండానే సామ్యవాదం, లౌకికవాదం అనే పదాలను రాజ్యాంగ పీఠికలో బలవంతంగా చేర్పించి అంబేద్కర్ ని అవమానపరిచింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అంబేద్కర్ మీద అంత ప్రేమ ఉంటే 1993లో కాంగ్రెస్ ప్రభుత్వం భారతరత్న ప్రకటించి ఎందుకు ప్రధానం చేయలేదని ప్రశ్నించారు. 2014లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాకనే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతరత్న ప్రధానం చేసి వారి చిత్రపటాన్ని పార్లమెంటు సెంట్రల్ హాల్లో ఆవిష్కరించి అంబేద్కర్ పుట్టిన, చదివిన, మరణించిన ఐదు ప్రదేశాలను పంచ తీర్థాలుగా అభివృద్ధి చేసి ప్రపంచ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ది అంబేద్కర్ కి అరుదైన గౌరవం ఇచ్చిన ఘనత మోడీ ప్రభుత్వానిదేనని అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన నవంబర్ 26 రోజును రాజ్యాంగ దినోత్సవంగా అధికారికంగా జరిపించి అంబేద్కర్ జయంతిని ఐక్యరాజ్యసమితి చేత ఆమోదింపజేసి ప్రపంచ విజ్ఞాన దినోత్సవంగా ప్రకటింపజేసిన ఘనత మోడీ ప్రభుత్వానిదేనని అన్నారు. దేశంలోని మేధావులు విద్యావంతులు అంబేద్కర్ వాదులు ఈ విషయాలను గమనించి రాజ్యాంగం ప్రమాదంలో పడుతుందని కాంగ్రెస్ పార్టీ భారత రాజ్యాంగాన్ని నెత్తిన పెట్టుకొని చేస్తున్న దుష్ప్రచారాన్ని కుట్రలను అంబేద్కర్ వాదులు తిప్పికొట్టాలని అన్నారు.

## వీరోచిత పోరాటానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- అదనపు కలెక్టర్ బిఎస్. లత**


**సూర్య జగిత్యాల ప్రతినిధి**



వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు సర్వాయి పాపన్న అని అదనపు కలెక్టర్ తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, మెట్పల్లి ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జిల్లా బీసి అభివృద్ధి అధికారి సునీత, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. మండల ఫోటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షుడిగా క్యాతం రాజ్కుమార్, ఉపాధ్యక్షుడిగా పసునూరి సురేందర్, ప్రధాన కార్యదర్శిగా మర్రిపల్లి మురళి, కోశాధికారిగా బండారి రాఘవేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఫోటోగ్రాఫర్ యూనియన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వయ్ పాపన్న జయంతి వేడుకలు

**సూర్య కోరుట్ల రూరల్**




మండలం మాదాపూర్ గ్రామంలో సర్వయ్ పాపన్న జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గౌడ సంగం అధ్యక్షులు గరిపెల్లి హరీష్ గౌడ్ మాట్లాడుతూ సర్వయ్ పాపన్న గౌడ్ గౌడ్‌ల పక్షాన పోరాడినా వీర యోధుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గరిపెల్లి హరీష్ ఉపాధ్యక్షులు.. గరిపెల్లి అరుణ్. గోడిసేలా తిరుపతి, బండి తిరుపతి, శేఖర్, నగేష్, రంజిత్, మాజీ సర్పంచ్ రాజేష్, మాజీ ఎంపీటీసీ కృష్ణరెడ్డి, మాజీ ఎంపీటీసీ లచ్చయ్య మల్లారెడ్డి గణేష్, లింబాద్రి, గౌడ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బాలో ఘనంగా పాపన్న జయంతి వేడుకలు

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సోమవారం బడుగుల ఆరాధ్య దైవమైన సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సర్దార్ సర్వాయి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పుప్పాల నర్సయ్య, లింగంపల్లి గంగాధర్, మాజీ ఉపసర్పంచ్ కోటి దేవారెడ్డి, గౌడ సంఘ అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్, నేరెళ్ల సత్యం గౌడ్, రాజం గౌడ్, సంఘ సభ్యులు అబ్బురి ప్రకాష్, నేరెళ్ల రాజ్ కుమార్, అబ్బూరి ఆనంద్ రాజ్, ఆనంద్, శ్రీనివాస్, దశ గౌడ్, ఈమెల్ గౌడ్, రంజిత్, నేరెళ్ల అంజా గౌడ్, అబ్బూరు వేణు, వెంకటేష్ ఆకు రమేష్, సత్య నంద తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

**సూర్య పెగడపల్లి**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్రంతోపాటు బతిక పల్లి గ్రామంలో గౌడ సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన సేవలను స్మరించుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవం, సామాజిక రాజకీయ సమానత్వం కోసం పోరాడిన యోధుడు అన్నారు. బహుజన విప్లవ వీరుడు స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న గౌడు ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, రంగు శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, భాస్కర్ గౌడ్, బత్తిని శేఖర్, మహేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

**సూర్య.ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంట గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలను సోమవారం గౌడ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కొయ్యడ రాజయ్య, ప్రధాన కార్యదర్శి బండారి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కొయ్యడ భాస్కర్, మాజీ వైస్ ప్రెసిడెంట్ అంతటి శ్రీనివాస్, బండారి రాజు, అంతటి శ్రీకాంత్, అంతటి సత్తయ్య, ముత్యం మల్లయ్య, కొయ్యడ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతి వేడుకలు సందర్భంగా సోమవారం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ.తొలి తెలుగు బహుజన విప్లవ వీరుడు గత మూడు వందల యాభై సంవత్సరాల క్రితమే బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు చెందిన మిత్రులతో సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని ఎన్నో కోటలపై యుద్ధం చేసి గోల్కొండ ను ఏలిన బహుజన చక్రవర్తి గౌడ జాతి ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు వారి పోరాట పటిమను వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, మాజీ కేడిసిసి డైరెక్టర్ గుడి మల్లికార్జున్ రెడ్డి, ఐక్య సంఘం అధ్యక్షులు అంకం రాజేశం, నాయకులు బింగి మనోజ్ కుమార్, కొత్తూరి స్వామి, నాగుల పరుశరాములు గౌడ్, గుర్రం రవి గౌడ్, కోడూరి శంకర్ గౌడ్, మొగిలి గౌడ్, గడ్డమీది గంగయ్య, కోలాపురం రమేష్, రాకేష్, కంచర్ల శ్రీనివాస్, ధూమాల నర్సయ్య, దుర్గయ్య, నారాయణ, కిషన్ పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో మహాబిల్వార్చన

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అయ్యప్ప స్వామి వారికి మహాబిల్వార్చన మహొత్సవం నిర్వహించారు. అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మల ఆద్వర్యంలో అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకం, అష్టోత్తర పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాధ వితరణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి, కార్యదర్శి చిలమంతుల శివ, చిట్యాల నరేష్, బండారి విజయ్, భక్తులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలానికి చెందిన గుర్రం నరసయ్య తల్లి, గుర్రం భూమక్క, రామకృష్ణాపూర్ గ్రామానికి చెందిన నారెడ్డి పద్మాకర్ రెడ్డి తల్లి వరలక్ష్మి, గుడిసె నరసయ్య తల్లి దేవమ్మ గత కొద్దిరోజుల క్రితం మృతి చెందగా మృతుల కుటుంబీకులను సోమవారం రోజున చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని సానుభూతి తెలిపారు. వారి వెంట మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, మండల నాయకులు పాల్గొన్నారు.

## గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య ఇబ్రహీంపట్నం**

భారీ వర్షాలు కురుస్తున్నందున, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేస్తున్నందున ముందస్తు చర్యల్లో భాగంగా తాహాశిల్దార్ ఎంపీడీవో ఎస్సై మండలంలోని ఏర్దండి కోమటి కొండాపూర్ గ్రామాల్లోని గోదావరి పరిసర ప్రాంతాలు పర్యటించి తగు చర్యలు తీసుకోవడం జరిగింది. ఇందులో భాగంగా అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఉండడానికి గాను స్థానిక ప్రభుత్వ పాఠశాల గదులను మౌలిక వసతుల ఏర్పాటు కోసం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు మనోజ్ సరిత, గ్రామపంచాయతీ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# రైస్ మిల్లు నిర్మాణం ఆపాలని కలెక్టర్‌కు వినతి

**సూర్య రామడుగు**



రామడుగు మండలం శ్రీరాములపల్లి గ్రామంలో ఆగ్రో ఇండస్ట్రీస్ పేరుతో పారా బాయిల్డ్ రైస్ మిల్ నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని గ్రామ స్తులు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. సోమవారం ఈ సందర్భంగా సర్వే నెంబర్ 52లో శ్రీ లక్ష్మీ వెంకట నరసింహ ఆగ్రో ఇండస్ట్రీస్ పేరట పారాబయలు రైస్ మిల్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారన వెంటనే నిలుపుదల చేయాలని జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత మండల తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాలు అందించారు.రైస్ మిల్ ఏర్పాటు వల్ల పంట పొలాలతో పాటు కాలుష్యం వ్యాపిస్తుందని దానివల్ల గ్రామంలోని ప్రజలు అనారోగ్యానికి గురవుతారని వినతి పత్రాలు అందించారు. వ్యవసాయ బావులు అడుగంటు పోయే పరిస్థితి ఉంటుందని దీనితోపాటు రైస్ మిల్ వల్ల వచ్చే దుమ్ము దూళితో పంట పొలాలు పూర్తిగా నాశనం అవుతాయని బాధితులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈరైస్ మిల్ నిర్మాణానికి సంబంధిత అధికారులే ప్రోత్సాహం ఇస్తున్నారని ఒకే నెలలో కావలసికొని రెండు గ్రామసభలు ఏర్పాటు చేయడం ఏంటని విలేకరుల దృష్టికి తీసుకు వచ్చారు. గ్రామ ప్రజల మెజార్టీ వ్యతిరేకంగా ఉన్నప్పటికిని రైస్ మిల్ నిర్మాణం ఎలా చేపడతారని ఆవేదన వ్యక్తం చేశారు.డిటిసిపిట టెక్నికల్ అధికార యంత్రాంగం సర్వే చేసి రిపోర్టు యజమాన్యానికి అనుకూలంగా ఇవ్వడం జరిగిందని సర్వే చేసే ముందు రైతులకు ఎలాంటి సమాచారం కానీ నోటీసులు కానీ ఇవ్వకుండా రైస్ మిల్లు ఏర్పాటుకు అనుకూలంగా ధ్రువపత్రాలు ఎలా ఇచ్చారంటూ పేర్కొన్నారు. రైస్ మిల్ ఏర్పాటుతో విడుదలయ్యే కాలుష్యం నీరు చిప్పకుర్తి చెరువులోకి కలుస్తుందని దానివల్ల మత్స్య కారులకు రైతులకు ఇబ్బంది కూడా కలుగుతుందన్నారు. అంతేకాకుండా ఇటు రామడుగు శ్రీరాముల పల్లె పోలీస్ స్టేషన్ వెనకాల రైస్ మిల్ ఏర్పాటు వల్ల రెండు గ్రామాలకు సంబంధించిన పంట పొలాలు పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఉందని దానితోపాటు దుర్వాసన కూడా వస్తుందని సూచించారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం చొరవ తీసుకొని ఇట్టి రైస్ మిల్లు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వకుండా చర్యలు చేపట్టాలని వినతిలో పేర్కొన్నారు.

**- పై అధికారులకు సమాచారం అందించాను పంచాయతీ కార్యదర్శి భావన**

గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామసభను ఏర్పాటు చేయడం జరిగిందని అందులో రైస్ మిల్ ఏర్పాటు విషయం కూడా చర్చకు రావడం జరిగిందని అన్ని ధ్రువపత్రాలు ఉన్నప్పటికీని అనుమతులు ఎందుకు ఇవ్వడం లేదంటూ యజమాన్యం ప్రశ్నించినట్లు తెలిపారు. కాగా గ్రామస్తుల ఆధ్వర్యంలో సభ కొనసాగా గ్రామస్తులు వ్యతిరేకించినప్పటికిని విషయాన్ని నా దృష్టికి వినతి పత్రంలో ఇవ్వగా నేను నాపై అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని కార్యదర్శి భావన వివరణ ఇచ్చారు.

## సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో పాల్గొన్న సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కరీంనగర్ మండలం చర్లబూత్కూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించినారు.

## పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**- మాజీ మేయర్ వై. సునీల్ రావు**

**సూర్య కరీంనగర్**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి పురస్కరించుకుని రేకుర్తి చౌరస్తా, అల్గునూర్ మానేరు వంతెన వద్ద గల ఆయన విగ్రహాలకు బిజెపి నాయకులు, గౌడ సంఘం నేతలు ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సుధగోని మాధవి-కృష్ణ గౌడ్, గుగ్గిళ్ల శ్రీనివాస్ గౌడ్, ఏదుల్ల రాజశేఖర్, గౌడ సంఘం నేతలు గుర్రం శ్రీనివాస్, ఎల్లయ్య, సత్యం, వెంకటేశం, నేరెళ్ల అజయ్, మాజీద్, బిజెపి నాయకులు ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, బండారి గాయత్రి, సుమన్ గౌడ్, మహేష్, బాలు, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి దేవాలయంలో చోరీ

**సూర్య వీణవంక**



రెండు దేవాలయాలలో పెద్ద మొత్తంలో చోరీ జరిగిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గ్రామం శివారులో గల శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, దాని దగ్గరలో గల పెద్దమ్మ తల్లి గుడిలో మొత్తం 2 1/2 తులాల బంగారం, 59 తులాల వెండి ఆభరణములు దొంగలించారని పూదరి కృష్ణ ఫిర్యాదు చేయగా ఎస్ఐ ఆవుల తిరుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు ను ప్రారంభించారు.

## సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న వెలిచాల

**సూర్య కరీంనగర్**



భారత తొలి తెలుగు విప్లవకారుడు, బహుజన రాజ్య స్థాపకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.సోమవారం పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా చింతకుంట, రేకుర్తి చౌరస్తా, అల్గునూరు వంతెన వద్ద విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే చర్ల బూత్కూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కొత్త విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘం నేతలు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణం 18వ డివిజన్ రేకుర్తి చౌరస్తాలో బిజెపి పశ్చిమ జోన్ కన్వీనర్ జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన పట్టుదలను స్ఫూర్తిగా తీసుకొని కాంగ్రెస్ ఆరు గ్యారంటీల సాధన కోసం ఉద్యమించాలని బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోదారి నరేష్, బూత్ అధ్యక్షులు నాంపల్లి శంకర్, దుర్గం మోహన్, అన్నాజీ వినీత్, విద్యాసాగర్, గొల్లె రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**



పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, జిల్లా కార్యదర్శి వాయిల రాజకుమార్, గుడిసెల రమేష్‌లు పాల్గొని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అలుగునూర్‌లోని నిర్వహించిన 375వ జయంతి ఉత్సవాల సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా బీసీ నాయకులు మాట్లాడుతూ సర్వాయి పాపన్న వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని అన్నరు పాపన్న పోరాట స్ఫూర్తిని కొనియాడారు.17వ శతాబ్దంలో బడుగు బలహీన వర్గాల ప్రజల ప్రజలపై జరిగే అనిచేత కు,దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన యోధుడు అని అన్నారు.పాపన్న పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుత కాలంలో జరుగుతున్న దోపిడీ, అవినీతిపై రాజ్యాంగబద్ధంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## భగవతిలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

**సూర్య కరీంనగర్**



శ్రావణమాసం బహుళ అష్టమి శ్రీ కృష్ణ భగవానుడి జననం సందర్భంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను స్థానిక భగవతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి.రమణా రావు దీప ప్రజ్వలనతో ప్రారంభించారు.చిన్నారులందరూ శ్రీ కృష్ణుడు, గోపికలు,బలరాముడి వేషధారణతో అందరినీ అలరింపచేయగా, శ్రీ కృష్ణుని యొక్క అవతార విశేషంతో నృత్యగానాలు చేస్తూ వేదికపై ఎంతో ఆకర్షణీయంగా నిలిచారు. శ్రీకృష్ణుని యొక్క ఊయల సేవను కూడా నిర్వహించగా, చిన్నారులు ఉట్టి కొట్టడానికి ఎంతో ఉత్సాహంగా పోటీ పడ్డారు. చిన్నారుల కేరింతల మధ్య ఉట్టి కొట్టే దృశ్యం ఎంతో రమణీయంగా నిలిచింది. పాఠశాల చైర్మన్ బి.రమణా రావు మాట్లాడుతూ శ్రీ కృష్ణ జననం ధర్మ పరిరక్షణ, దుష్ట శిక్షణ కోసం జరిగిందని, గీతాచార్యుడిగా లోకానికి వ్యక్తిత్వ వికాసాన్నందించిన ఒక మహత్తరమైన అవతారమని విద్యార్థులకు శ్రీకృష్ణ జననం పట్ల అవగాహన కల్పించారు. విద్యార్థులు మన పండగల యొక్క గొప్పతనం, వాటి వెనక ఉన్న మన సంస్కృతి, సాంప్రదాయాలను తెలుసుకుంటూ వాటిని భావితరాలకు అందించాలని తెలియచేశారు. ఇందుకు సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు తమ అభినందనలు తెలియచేశారు.

## తెలంగాణ ఖైదీల సంక్షేమ సొసైటీకి విరాళం అందజేసిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



తెలంగాణ ఖైదీల సంక్షేమ సొసైటీ అభివృద్ధికి వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కరీంనగర్ జైలు సూపరింటెండెంట్ జి.విజయ్ డేనికి, జైలర్స్ బి.రమేష్, పి.శ్రీనివాస్‌కి 50,000/- రూపాయల విరాళం చెక్కు అందజేశారు. సంక్షేమ పట్ల ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్న జైలు శాఖ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## చెల్పూర్ పి.హెచ్.సి ఆకస్మిక తనిఖీ

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పి.హెచ్.సి లోని రికార్డులను తనిఖీ చేసి పి.హెచ్.సి కి వచ్చే రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలను గురించి పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ తనిఖీలో ఆయన వెంట హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, పి.హెచ్.సి డాక్టర్ మధు, హెచ్ఈఓ విజయేందర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సత్యం, పలువురు సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## విష జ్వరంతో పారిశుద్ధ కార్మికుడు మృతి

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికుడు జుట్టు స్వామి 51 అనే వ్యక్తి విష జ్వరంతో ఆదివారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు చెప్పారు. మృతుడు గత వారం రోజులుగా జ్వరంతో బాధపడగా ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన నాలుగు రోజుల వ్యవధిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కాగా స్వామి మరణ వార్త తెలుసుకున్న తాజా మాజీ సర్పంచ్ సన్నీల్ల వెంకటేశం అలాగే ఎఫ్ఈఓ అధ్యక్షులు మంద శ్రీనివాస్ కలిసి మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం మృతికి గల కారణాలు తెలుసుకొని కాసేపు కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మృతుడు పేదరికంతో ఉన్నారని మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## కరీంనగర్‌లో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయాలి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ నియోజకవర్గంలో ఇంతవరకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కాకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటని బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా ఇంచార్జి అఖిల్ పాషా మండిపడ్డారు.ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు సమర్పించిన ఆయన, రాజకీయ నాయకుల అంతర్గత కలహాల కారణంగా పేదలు బలైపోతున్నారని ఆరోపించారు. అర్హులైన వారికి వెంటనే ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేదంటే అర్హులైన పేదలతో కలిసి కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు సందెబోయిన ప్రసాద్ యాదవ్, భూతం నాగరాజు, రాధారపు కుమార్, అలావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ప్రజా ప్రభుత్వంలో నెరవేరనున్న స్వంత ఇంటి కళ

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - ఇందిరమ్మ లబ్దిదారులకు నూతన వస్త్రాల అందజేత

**సూర్య, వేములవాడ:2**

పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం యజ్ఞంలా నిర్వహిస్తుందని, పేదల స్వంత ఇంటి కల నేడు ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలో 22 వార్డులో ఇందిరమ్మ ఇళ్ల కడప పూజకు హాజరయ్యారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని మోసం చేసిందని, వేములవాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇాలు శరవేగంగా కొనసాగుతున్నా యని అన్నారు. పట్టణంలో గ్రామాల్లో పండగ వాతావ`ణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగు తున్నాయని, ఇప్పటికే కొందరికి బేస్మెంట్ లెవెల్ పూర్తయి, కొందరికి స్లాబ్ దశలో ఉండి తమ తమ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు జమ చేయడం జరుగుతుందిన్నారు. ఇందిరమ పట్టాల పంపిణీ సమయంలో చెప్పినట్టుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఏదో ఒక దశలో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుని ఇంటికి వెళ్లి చీరే సారెను అందజేయడం జరుగుతుందన్నారు. లబ్దిదారుల కళ్లలో ఆనందం చూస్తే ఎన్ని కోట్లు పెట్టిన ఈ సంతోషాన్ని తీసుకురాలేమని, నిస్సహాయులకు సహాయాన్ని అందించడమే



లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. లబ్దిదారులు మాటలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందనీ, గతంలో పూరి గుడిసెల్లో రేకుల షెడ్లల్లో చెట్టు కింద వేసుకొని నివసించే వారమని ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు మంజూరు అయ్యిందని సంతోషంగా చెప్పున్నారన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తానని మోసం చేసిందని, వేములవాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఇందిరమ్మఇాలు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. పట్టణంలో గ్రామాల్లో పండగ వాతావరణం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని, ఇప్పటికే కొందరికి బేస్మెంట్ లెవెల్ పూర్తయి, కొందరికి స్లాబ్ దశలో ఉండి తమ తమ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిధులు జమ చేయడం జరుగుతుంది న్నారు. ఇందిరమ పట్టాల పంపిణీ సమయంలో చెప్పినట్టుగా నియోజకవర్గ వ్యాప్తంగా ఏదో ఒక దశలో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారుని ఇంటికి వెళ్లి చీరే సారెను అందజేయడం జరుగుతుందన్నారు. లబ్దిదారుల కళ్లలో ఆనందం చూస్తే ఎన్ని కోట్లు పెట్టిన ఈ సంతోషాన్ని తీసుకురాలేమని, నిస్సహాయులకు సహాయాన్ని అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. లబ్దిదారులు మాటలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందనీ, గతంలో పూరి గుడిసెల్లో రేకుల షెడ్లల్లో చెట్టు కింద వేసుకొని నివసించే వారమని ప్రజా ప్రభుత్వం లో ఇందిరమ్మ రాజ్యంలో ఇల్లు మంజూరు అయ్యిందని సంతోషంగా చెప్పున్నారన్నారు. పేదలకు నాడు ఇందిరమ్మ ఇల్లే నేడు కూడా మళ్లీ ఇందిరమ్మ ఇళ్ల అని, ఆనాడు ఇందిరమ్మ పేద ప్రజల కోసం ఆలోచించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టారన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని, నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ళు, సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం అన్నారు. తెలంగాణ దేశానికి ఒక రోల్ మోడెల్ గా నిలుస్తుందనీ, మన ప్రాంత ప్రజల పక్షాన ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య, కరీంనగర్**

సామాజిక సమానత్వానికి కృషిచేసిన సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి కలెక్టర్ పమేలా సత్పతి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న కుల వ్యవస్థ, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారని, సామాజిక సమానత్వం కోసం కృషి చేశారని అన్నారు. ఆయన విషయాలను స్ఫూర్తిగా తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా బిసి సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గుగ్గిళ్ళ శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల స్వామి గౌడ్, పట్టణ అధ్యక్షులు దూలం అంజయ్య, రాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, బుర్ర ముత్తయ్యా గౌడ్, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, మార్క్ రాజు గౌడ్, పురుషోత్తం



,ఆశిష్ గౌడ్, సాగర్ గౌడ్, అనిల్ గౌడ్ గనగోని సత్యం, బండారి గాయిత్రి, శరణ్య, ఉయ్యాల శ్రీనివాస్ , బైరీ రాజు గౌడ్, బిసి సంఘం నాయకులు శ్రీధర్, నేరుమట్ల మల్లేశం పాల్గొన్నారు.

# మరణానికి కారకుడైన వ్యక్తికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష

## - 3500 రూపాయల జరిమానా

**సూర్య, జగిత్యాల:**

సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడుపుతూ ప్రమాదానికి గురై మహిళ మృతికి కారకుడైన వాహన డ్రైవర్ పరాంకుశ వంశీకృష్ణకు జిల్లా న్యాయమూర్తి రత్న పద్మావతి రెండు సంవత్సరం ల జైలు శిక్ష,మూడు వేల ఐదు వందల రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తోట్ల గంగవ్వ 2021 జనవరి 24 న రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమ్మరిపల్లి గ్రామంలో తమ బంధువుల ఇంట్లో ఫంక్షన్ నిమిత్తం వెళ్తున్న క్రమంలో జగిత్యాలలో టాటా ఏసీ వాహనం ను వెళుతున్న క్రమంలో డ్రైవర్ పరంకుశం వంశీకృష్ణ, అనే వ్యక్తి టాటా ఏసీ వాహనం ను సెల్ ఫోన్ మాట్లాడుతూ అతివేగంగా అజాగ్రత్తగా అట్టి వాహనం ను నడపగా జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోరపల్లి గ్రామ శివారు టాటా ఏసీ వాహనం బోల్తా పడింది. వాహనంలో ప్రయా ణిస్తున్న తోట్ల గంగవ్వ వాహనం నుండి కిందపడి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మరణించడం జరిగింది. మృతురాలి కోడలు మెరుగు రాధ ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ చిరంజీవి నిందితుడి పై కేసు నమోదు చేయగా, ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ విచారణ జరిపి ఛార్జ్ షీటు దాఖలు చేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మల్లికార్జున్ తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన



జిల్లా న్యాయమూర్తి రత్న పద్మావతి నిందితుడికి 2 సంవత్సరం ల జైలు శిక్ష, 3500/- రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. కేసును పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాధారాలను, సాక్షులను తగు రీతిలో కోర్టులో ప్రవేశ పెట్టి ,ఇట్టి శిక్ష పడటానిక కృషిచేసిన పీపీ మల్లికార్జున్ ఎ,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ ఎస్.ఐ చిరంజీవి , CMS ఎస్.ఐ శ్రీకాంత్, కోర్ట్ కానిస్టేబుల్ నరేష్ , CMS కానిస్టేబుల్ కిరణ్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.



# శిశుగృహ నుండి యు.ఎస్.ఏ దంపతులకు శిశువు దత్తత

**సూర్య, కరీంనగర్**

మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న 3 సంవ త్సరాల పాపను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతు లమీదుగా యూ. ఎస్.ఏ కు చెందిన దంపతులకు దత్తత ఇచ్చారు. వీరికి ఇదివరకే బాబు జన్మించగా ఆడ శిశువు దత్తత కోసం దరఖాస్తు చేసుకు న్నారు. మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ అధికారులు నిబంధనల ప్రకారం విచారించి ఆడ శిశువును దత్తత ఇచ్చారు.కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. ఇందుకు జిల్లా పరిషత్ కార్యాలయ భవనంలో గల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిసిపిఓ పర్వీన్ పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి

## - 7 రోజులు జైలు శిక్ష, రూ. 10,000 జరిమానా.

**సూర్య, కరీంనగర్**

మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన ఒక వ్యక్తికి కరీంనగర్ సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఏడు రోజుల జైలు శిక్ష మరియు రూ. 10,000 జరిమానా విధించింది.రాజస్థాన్కు చెందిన నర్సిరామ్ (40), తండ్రి లాలారామ్, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహన తనిఖీల్లో పోలీసులకు పట్టుబడ్డాడు. అతనిపై కేసు నమోదు చేసి, సెకండ్ క్లాస్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన గౌరవ న్యాయమూర్తి రవీందర్ రెడ్డి, నిందితుడు తెలంగాణ మోటార్ వెహికల్ యాక్ట్ సెక్షన్ 185 ప్రకారం నేరం చేసినట్లు నిర్ధారించారు.దీంతో నిందితుడికి ఏడు రోజుల సాధారణ జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. శిక్ష అమలు నిమిత్తం నిందితుడిని కరీంనగర్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా కొత్తపల్లి పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడపడం నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ

**సూర్య, కరీంనగర్**


కరీంనగర్ రూరల్ మండలం చర్ల బూత్కూర్ గ్రామంలో కౌండిన్య యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సోమవారం రోజున ఆవిష్కరించారు. విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. యువత పాపన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్కు కౌండిన్య యువత సభ్యులు, స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ ధబ్బెట రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కూర శ్యాంసుందర్ రెడ్డి, కౌండిన్య యువత అధ్యక్షుడు జక్కు అజయ్ గౌడ్, ఉపాధ్యక్షుడు బుర్ర ప్రణయ్ గౌడ్, కార్యదర్శి మూల బలరాం గౌడ్, సభ్యులు వడ్లకొండ చందు, బుర్ర శ్రీకాంత్, కొట్టేపల్లి శ్రీనివాస్, గౌడ సంఘం కులపెద్ద మూల లక్ష్మీరాజం గౌడ్ తదితరులు, గౌడ సంఘం కులస్తులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# బహుజనుల ఆకాంక్షకై సర్వాయి పాపన్న పోరాటం

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ:**
వేములవాడ పట్టణంలోని కొరుట్ల బస్ స్టాండ్ వద్ద సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. హాజరై వారి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆయన మాట్లాడుతూ బహుజనుల ఆకాంక్షకు అందరినీ కలుపుకొని సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం చేశారని గుర్తు చేశారు. వారి చరిత్ర భవిష్యత్ తరాలకు తెలిసేలా అందరూ సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని ఆలోచనతో విగ్రహం ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ నేడు హైదరాబాద్ నడి బొడ్డున వారి విగ్రహానికి భూమి పూజ చేశాంన్నారు. రేవంత్ రెడ్డి నాయక త్వంలో దేశానికి మార్గద ర్శకత్వంగా ఉండేలా కుల గణన జరిగిందన్నారు. సామాజిక న్యాయం కోసం అనాడు సర్వాయి పాపన్న ఉద్యమించినట్టు ఈనాడు బహుజనులు కలుపుకొని రాజ్యాం గానికి లోబడి రిజర్వేషన్లు సాధించుకోవడానికి అందరూ ఐక్యంగా ఉన్నామనీ స్పష్టం చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒంటరిగా పోరాటం చేయలేదని, బహుజనులు అందరితో కలిసి ఉద్యమించారని, రాజ్యాధికారం వైపు నడిచారని గుర్తు చేశారు.



## గుండ్ల పల్లి నుండి పోతూర్తురుడబుల్ రోడ్డులో భూములు కోల్పోతున్న వారికి నష్ట పరిహారం ఇవ్వాలి..

### - ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన భూ నిర్వాసితులు

**సూర్య, గన్నేరువరం**
గన్నేరువరం మండలం గుండ్లపల్లి నుండి పోత్తూరు వరకు చేపట్టనున్న రెండు వరసలరహదారిలో భూములు కోల్పోతున్న నిర్వాసితులందరికీ నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ సోమవారం రోజున ఆ ప్రాంత భూ నిర్వాసితులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. రెండు వరసల రహదారి నిర్మాణంలో వ్యవసాయ భూములు కోల్పోతున్న రైతులందరికీ నష్టపరిహారం చెల్లించకుండా , ఏలాంటినోటీసులు ఇవ్వకుండా , వేసిన పంటను నిర్లక్షణంగా తొలగిస్తూ రహదారి నిర్మాణ పనులు చేపడుతున్నారన్నారు. ఈ విషయంపై లోగోడ సంబంధిత అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని , గౌరవ హైకోర్టులో ఈ విషయంపై కేసు వేయడం జరిగిందని తెలిపారు. దీనికి కోర్టు మూడు వారాల గడువులోపు రైతుల సమస్య పరిష్కరించాలని ఆదేశాలు , ఆర్డర్స్ కూడా ఇచ్చిందన్నారు. కానీ కోర్టు ఆర్డర్స్ కూడా లెక్కచేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ రహదారి నిర్మాణ పనులను చేపడుతున్నారని మాధపూర్ , కాశీ%శీ% పేట రైతులు జిల్లా కలెక్టర్ ని కలిసి తమ గోడును వెళ్ళబోసుకున్నారు.
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం.

## కొండాపూర్ లో ఘనంగా పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు

### - స్వీట్లు పంపిణీ చేసిన గౌడన్నలు

**సూర్య, చిగురుమామిడి**
చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 375వ జయంతి వేడుకలను శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. బడుగు బలహీనవర్గాలకు స్ఫూర్తి దాత బడుగు బలహీన వర్గాల ప్రజలను వేధించిన వారిపై పోరాటం చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శం ఏమని గౌడ సంఘం జిల్లా నాయకులు మార్క రాజు గౌడ్ తెలిపారు. పేద ప్రజల కోసం వీరోచిత పోరాటం చేసిన మహానీయుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గుర్తు చేశారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శనీయమని, వారి ఆశ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.అగ్రవర్ణాల ఆధిపత్య వర్గాల అడుగులకు మడుగులోత్తకుండా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ఏకమై బహుజన రాజాధికార దిశగా పయనించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బుర్ర తిరుపతి, గుడాల సంపత్, నారగోని శ్రీనివాస్,మార్క రాజ్ కుమార్,గుడాల కుమారస్వామి, జాగిరి కుమార్,బుర్ర గంగయ్య,బొమ్మగాని బిక్షపతి, బుర్ర శ్రీనివాస్, తాళ్లపల్లి ఆదర్శ్, పైడిపల్లి రాములు,బుర్ర మొగిలి, పైడిపల్లి మల్లేశం,పైడిపల్లి కుమార్ స్వామి,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మూసివేసిన వసతి గృహాన్ని కళాశాల స్థాయికి మార్చాలి

### - బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్

**సూర్య, కరీంనగర్**
కరీంనగర్ మంకమ్మతోటలో గల పాఠశాల స్థాయి బీసీ బాలికల వసతి గృహాన్ని విద్యార్థుల కొరత కారణంగా మూసివేసిన విషయం బాధాకరమని దొగ్గలి శ్రీధర్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పేర్కొన్నారు.



ఆ వసతి గృహానికి పూర్తిస్థాయి సంరక్షణ అధికారి ఉండగా, ఆయనను డిప్యుటేషన్‌పై ఇతర జిల్లాకు పంపడం వల్ల విద్యార్థుల సంఖ్య తగ్గిందని తెలిపారు. ప్రస్తుతం కరీంనగర్‌లో నాలుగు కళాశాల బీసీ బాలికల వసతి గృహాల్లో 200 పైగా విద్యార్థులు చేరినా, ఇంకా చాలామంది విద్యార్థులకు వసతి దొరకడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల మంకమ్మ తోటలో మూసివేసిన వసతి గృహాన్ని కళాశాల స్థాయి బీసీ బాలికల వసతి గృహంగా మార్చి విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని అధికారులను కోరారు.




## డా. బొమ్మ శ్రీనివాస్ గౌడ్‌కు ఘన సత్కారం

**సూర్య, కరీంనగర్ టౌన్**
కరీంనగర్ జిల్లా లక్ష్మీపురం గ్రామానికి చెందిన డాక్టర్ బొమ్మ శ్రీనివాస్ గౌడ్‌కు గీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో ఘన సత్కారం జరిగింది. గ్రామంలోనే శ్రీ వేదం ఉన్నత పాఠశాలను స్థాపించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ సేవారాధనగా ఉపాధ్యాయ వృత్తిని కొనసాగిస్తున్నారని గ్రామ పెద్దలు కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, గౌడ సంఘం అధ్యక్షులు బొమ్మ తిరుపతి, మాజీ సర్పంచ్ బొమ్మ ఈశ్వర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ వొళ్ళలా మల్లయ్య తదితరులు ఆయన సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

## వర్షాలకు కుంగిన బ్రిడ్జిని పరిశీలించిన మాజీ మంత్రి

**సూర్య, బీర్పూర్**
బీర్పూర్ మండలంలోని తుంగూర్ కండ్లపల్లి బ్రిడ్జ్ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సోమవారం పరిశీలించారు. బ్రిడ్ పనులను త్వరతగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వారి వెంట మాజీ ఎంపీపీ రమేష్ , సారంగపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ్ర రాంచంద్ర రెడ్డి , సింగిల్ విండో చేర్మెన్ నవీన్ రావు , వైస్ ఎంపీపీ లక్ష్మణ్ రావు, మాజీ సర్పంచ్ జితేందర్ , ఆకుల రాజిరెడ్డి , డైరెక్టర్ జోగి రెడ్డి , శేఖర్ , మల్లారెడ్డి , రాజన్న తదితర నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**
సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన వేడుకలకు, ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ హాజరై పాపన్న చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఇంచార్జి బీసీ సంక్షేమ అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.





## ఛలో ప్రజా భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ పిలుపు

**సూర్య, సెంటినరీ కాలనీ**
సింగరేణి సంస్థ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ పిలుపులో భాగంగా ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఎస్ అండ్ డి, బేస్ వర్క్ షాప్ సెక్షన్ లలో జేఏసీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ కి జేఏసీ నాయకులు, పెద్దపల్లి ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి రాజేందర్ మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ కార్యదర్శి చిప్పకుర్తి అరవింద్ లు హాజరై మాట్లాడుతూ సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం పట్టించుకోలేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాంట్రాక్టు కార్మికులను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరి స్తున్నాయని అన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరిని మార్చు కొని 22 జీవో ను గెజిట్ చేసి అమలు చేయాలనీ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నెల 22వ తేదీన జరిగే ప్రజా భవన్ కార్యక్రమం లో కాంట్రాక్టు కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు లింగయ్య, శ్రీనివాస్, సంపత్, రమేష్, ప్రసాద్, ఇమామ్, పర్వతాలు, శ్రీధర్, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శరత్ కుమార్ కు ఘన సన్మానం

**సూర్య, వేములవాడ**
వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శరత్ కుమార్ ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ప్రశంసా పత్రం అందుకోవడంపై కళాశాల విద్యార్థిని విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ ని సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శేఖర్, అంజయ్య, దేవయ్య, రవీందర్, మహేందర్, జై భారత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గోపి, సంతోష్, అశోక్, వెంకటేశ్వర్లు, నరసింహమూర్తి మహిళా అధ్యాపకులు స్వప్న, అరుణ, లతా, మంగ, జ్యోతి మరియు కార్యాలయ సిబ్బంది సంధ్య, శ్రీధర్, రాజు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## బీర్పూర్ పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**
జగిత్యాల జిల్లా బీర్పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిపై గ్రామానికి చెందిన బైరవేణి సత్యనారాయణ మరి కొందరు గ్రామస్థులతో కలిసి సోమవారం ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో చెత్తను సరిగా తొలగించడం లేదని, బావుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని, పశువుల కాలేబరాలు తొలగించడానికి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ పంపడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. పారిశుద్ధ్య పనులు సరిగా నిర్వహించడం లేదని, దీంతో గ్రామంలో విష జ్వరాలు పెరుగుతున్నాయన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని కోరారు.



# బేతిగల్‌లో అధికారుల సర్వే

**సూర్య, వీణవంక:**

వీణవంక మండలం బేతిగల్ గ్రామలో జాండిస్(పచ్చ కామెర్లు) వ్యాధి వ్యాప్తి చెందడంతో వణికిపోతున్న ప్రజలను సోమవారం డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి గ్రామంలో పర్యటన చేశారు. గ్రామంలో వైరల్ ఫీవర్, జాండీస్ వచ్చినవారు వైద్య శిబిరానికి వారి రిపోర్టులతో హాజరై వారి సమస్యలను




చెప్పుకొని మందులు తీసుకున్నారు. ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజలందరూ హాజరయ్యారు. గ్రామంలో వాటర్ ప్లాంట్ ని, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ని పరిశీలించారు. అలాగే గ్రామంలో నీటి పారుదల శుభ్రంగా ఉండాలని అన్నారు.

**- డీఎంహెచ్‌ఓ వెంకట రమణ తనిఖీ....**

వైరల్ ఫీవర్, జాండిస్ బాధితుల వద్దకు డిఎంహెచ్ఓ వెంకటరమణ వెళ్లి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలం అప్రవత్తంగా ఉండాలని, నీరు కలుషితం కాకుండా వేడి వేడి ఆహారం తీసుకోవడం, వేడి చేసిన నీరు వడపోసి త్రాగడం వల్ల ఎలాంటి జబ్బులు రాకుండా ఉంటుందని, జాండీస్ కి నూనె పదార్థాలు కాకుండా తొందరగా జీర్ణమాయే పదార్థాలను తీసుకోవాలని అన్నారు. దాంతో పాటు డాక్టర్ ఇచ్చిన మందులు వారం రోజుల పాటు వేసుకోవాలని అన్నారు. ఈ వర్షాకాలం సమయంలో మలేరియా, డెంగ్యూ, జ్వరాలు రాకుండా ఇంటి పరిసరాలు, కాల్వల్లో నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. అనంతరం మిషన్ భగీరత ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ నీటి కాలుష్యత తో జాండీస్ వస్తున్నాయనే కారణంతో బేతిగల్ గ్రామంలో నీటి నమూనా పరీక్షలకు, మిషన్ భగీరథ నీరు, గ్రామపంచాయతీ వాటర్ ప్లాంట్, ప్రైవేట్ ప్లాంట్ లోని నీరు తీసుకొవడం జరిగిందని, మంగళవారం నీటి నమూనా రిపోర్ట్ వస్తుందని తెలిపారు.



## మండలంలోని సమస్యలు పరిష్కరించాలని బీజేపీ నిరసన దీక్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద సోమవారం స్థానిక సమస్యల పై నిరసన దీక్ష చేపట్టారు. నిరసన దీక్ష కు ముందు భారత రాజ్యాంగ నిర్మాత డా, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ నిరసన దీక్ష ప్రారంభించిన అనంతరం కమాన్ పూర్ మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. వివిధ సమస్యలను తెలుపుతూ "ప్లే కార్డులను" ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ నాయకులు మాట్లాడుతూ పాలకులు మారుతున్న, ప్రభుత్వం మారుతున్నప్పటికీ కమాన్ పూర్ మండల అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోనే కమాన్ పూర్ మండలం జనాభా పరంగా ఐదోవ పెద్ద మండలంగా ఉండేదన్నారు. మంథని నియోజకవర్గంలోనే దాదాపు 60 వేల ఓటర్లు కలిగి ఉండడంతో ఎక్కడ కమాన్ పూర్ మండలం నియోజకవర్గాల పునఃర్విభజనలో నియోజకవర్గంగా ఏర్పడుతుందని విభజించారన్నారు. మండలం లో వ్యవసాయ భూములకు వెళ్లే రహదారులను గుర్తించి మెటల్ రోడ్లు వేయాలన్నారు. కమాన్ పూర్ క్రాస్ రోడ్డు నుండి ఆదర్శనగర్ అంబేద్కర్ విగ్రహం వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా అఫ్ గ్రేడ్ చేయాలన్నారు. అలాగే మండలంలోని పలు అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని, ఇందుకు సంబంధించి నిధులను ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబును కోరారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



భూస్వాములు, పెత్తందారులకు వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాలను ఐక్యం చేసి పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు సోమవారం హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్డు వద్ద గౌడ సంఘం, బిసి సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలోని సైదాపూర్ మండలం సర్వాయిపేట గ్రామంలో నుండి పోరాటయోధుడు సర్వాయి పాపన్న చేసిన పోరాటం దేశవ్యాప్తంగా పేరు పొందిందని అన్నారు. భూస్వాముల, పెత్తందారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా అందరిని ఐక్యం చేసి వారితో పోరాటం చేయడమే కాకుండా మొగల్ సామ్రాజ్య చక్రవర్తులపై యుద్ధం చేసి ఓడించి పరిపాలన చేసిన తెలంగాణ యుద్ధ వీరుడు పాపన్న అని గుర్తు చేసుకున్నారు. పాపన్న పోరాట తత్వాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు, న్యాయవాది ముక్కెర రాజు, మాజీ కౌన్సిలర్లు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, చింత శ్రీనివాస్ గౌడ్, నాయకులు కెక్కర్ల సారయ్య, వేల్పుల ప్రభాకర్, బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, పంజాల తిరుపతి గౌడ్, ఇప్పకాయల సాగర్, చిట్టంపల్లి నాగరాజు గౌడ్, సొల్లు మహేందర్, మార్త రవీందర్, తాండవరం విష్ణుమూర్తి, కుమార్, సంగెం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా పాపన్న జయంతి ఉత్సవాలు

**సూర్య, జమ్మికుంట రూరల్**



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని పురస్కరించుకొని జమ్మికుంట మండలం కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట పట్టణ సిఐ ఎస్. రామకృష్ణ గౌడ్ హాజరుకాగా పాఠశాల ప్రాంగణంలో పూల మొక్కలతో పాటు పండ్ల మొక్కలను నాటారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భ ంగా పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించా రు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని ఆయన పేర్కొన్నారు. పాపన్న స్ఫూర్తి అందరికి ఆదర్శనీయమని ఆయన తెలిపారు. సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 17వ శతాబ్దంలో తెలంగాణ ప్రాంతాన్ని పట్టి పీడిస్తున్న భూస్వాములు, దొరలు గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే ఒక రాజ్యాన్ని స్థాపించి 12,000 సైన్యంతో మొగల్ సామ్రాజ్యం పై పోరాడి గోల్కొండ కోటను ఏలిన దీరుడుగా చరిత్రకెక్కిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. పాపన్న జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి గండి రంజిత్ కుమార్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దెబ్బేట రవీందర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య, ఉపాధ్యాయులు బలరాం కుమారి, స్పందన విద్యా కమిటి చైర్మన్ గుండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ గర్బ గుడి దర్వాజా ఆరోహణ పూజ

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని శివాలయం పున: నిర్మాణంలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం గర్భగుడి దర్వాజా ఆరోహణ పూజా కార్యక్రమం శాస్త్రోక్తంగా వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య వైభవంగా నిర్వహించారు. దర్వాజా ఆరోహణ కార్యక్రమంలో దర్వాజ దాత కోడం రాజేశ్వరి - సదానందం, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అర్చకులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్మాణంలో భాగస్వాములు అవుతున్న ప్రతి ఒక్కరికి ఆలయ కమిటి సభ్యులు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



## సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి

**- తడగొండ గౌడ సంఘం ఆధ్వర్యంలో..**

**సూర్య, బోయినపల్లి..**

తడగొండ గౌడ సంఘం ఆధ్వర్యంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన విప్లవకారుడు పాపన్న గౌడ్ ఆయన జయంతి వర్ధంతిలను ప్రభుత్వ అధికారికంగా నిర్వహించడం గర్వకారణం అని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిందం రమేష్ ,మాజీ ఎంపిటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ , సంఘం అధ్యక్షులు నాగుల ప్రశాంత్ గౌడ్, ఉపాధ్యక్షులు నేరెళ్ల అనిల్ కుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శి ఉయ్యాల తిరుపతి గౌడ్, కోశాధికారి ఉయ్యాల బాలాజీ గౌడ్, కార్యదర్శి లక్ష్మీపతి గౌడ్, బండారి మహేందర్ గౌడ్,ఉయ్యాల పరిషరామ్ గౌడ్, బత్తిని మల్లయ్య గౌడ్, జాగిరి పరుశరామ్ గౌడ్, చింతల కోటి పరుశురామ్ గౌడ్, ఉయ్యాల శేఖర్ గౌడ్, చింతలకోటి (చిన్న) పరుశరామ్ గౌడ్ ,ఉయ్యాల బాలరాజు గౌడ్ ,వంగ తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం

**సూర్య జమ్మికుంట**

జమ్మికుంట పట్టణంలో దేశిని కోటి ఆరెల్లి మల్లయ్య రాజు గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు కార్యక్రమంలో అతిధులుగా జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్ .పాల్గొన్నారు వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు దేశిని కోటి మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న 350 సంవత్సరాల క్రితమే ఎస్సీ బీసీ బహుజన కులాలను అణచివేస్తున్న సందర్భంలో భూస్వాములు పెత్తందారులు పై తిరుగుబాటు చేసి బహుజన కులస్తులందరినీ ఏకం చేసి హైదరాబాద్ గోల్కొండ ఖిల్లా పై మొగల్ సామ్రాజ్యంపై తిరుగుబాటు చేసి వారిని ఓడించి గోల్కొండ సామ్రాజ్యాన్ని కొన్ని సంవత్సరాలు పాలించారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆయన ఆశయ సాధనను స్ఫూర్తిని మనం తీసుకోవాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సర్వేపేటలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహంతో పాటు ఆ గుట్టను కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నారని ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో జమ్మికుంట పుర ప్రముఖులు సుంకరి రమేష్. పరశురాం .మాజీ సర్పంచ్ పొనగంటి మల్లన్న గూడెపు సారంగపాణి. హమలు సంఘం అధ్యక్షులు రాజేశ్వరరావు మాజీ కౌన్సిలర్లు బొంగోని వీరన్న. శ్రీపతి నరేష్. పొన్నగంటి సారంగపాణి. దేశిని రాధా సదానందం. నాయకులు పూదరి రేణుక శివ తోట స్వప్న పిడుగు భాగ్యలక్ష్మి. బొంగొని సదానందం . సట్ల చిరంజీవి. చిలుముల రామస్వామి. వోజ్జ శీను . రామచంద్రం సంపత్ . యూత్ నాయకులు సునీల్ ఖలీల్ శివకృష్ణ . మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## డబుల్ బెడ్ రూమ్ లను పేదలకు ఇవ్వాలి

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ లో, రంగాపూర్ శివారులో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను రంగాపూర్ గ్రామ పేదలకు మొదట ఇవ్వాలని రంగాపూర్ మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ అన్నారు. తమ గ్రామ శివారులో డబుల్ బెడ్ రూమ్ లు ఉన్నందున రంగాపూర్ కు చెందిన నిరుపేదలకు మొదట ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు.

# అడ్రియాల 3వ ప్యానల్‌లో వెలువడిన గ్యాస్

### - గ్యాస్ వెలువడకుండా తిరిగి ప్యానల్ మూసివేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

అడ్రియాల గని మొదటిసీమ్ 3వ ప్యానెల్‌లో గత మూడు రోజుల క్రితం గ్యాస్ వెలువడింది. దీంతో జులై నెల లో గోడలు పగలగొట్టగా తిరిగి ప్యానెల్ ను మూసివేశారు. మొదట ఫిబ్రవరి నెలలో ఈ ప్యానెల్ ను మూసివేశారు. 3 సంవత్సరాల క్రితం ఈ ప్యానెల్ ను ప్రారంభించి, ఇందులోంచి 33 లక్షల టన్నుల బొగ్గును తీశారు. ఇక ఈ ప్యానెల్ లో ఉన్న భారీ యంత్రాలైన షెరర్, ఇతర యంత్రాలను బయ టకు తీసి ప్యానెల్ ను మూసివేశారు. ఇంకా ఇందులో రూఫ్ ను కూలకుండా నివారించే 142 హైడ్రాలిక్ సపోర్ట్ చాక్స్ ఉన్నాయి. ఒక్కొక్క సపోర్ట్ చాక్ 1150 టన్నుల కెపాసిటీ బరువును



ఆపగలుగుతాయి. ఈ 142 చాక్స్ ను 4వ ప్యానెల్ లోకి మార్చేందుకు జులై 21వ తేదీన 3వ ప్యానెల్ గోడలు పగలగొట్టారు. 5.5 మీటర్ల పొడుగు, 3.5 మీటర్ల ఎత్తు, 1 మీటర్ మందంతో గోడ నిర్మించి ఈ ప్యానెల్ ను తిరిగి ప్రస్తుతం మూసివేశారు. ఇందులో నుంచి కార్బన్ మోనాక్సైడ్(సిఓ) విషవాయువు వెలువడింది. దీంతో ముందస్తుగా జీఎం కొలిపాక నాగేశ్వరరావు, రెస్క్యూ జీఎం కాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్ ఆఫీసర్ కోడెం జనార్దన్, మేనేజర్ సునీల్, రెస్క్యూ సూపరింటెండెంట్ గంట రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రెస్క్యూ టీం గోడలు మూసివేశారు. ప్రస్తుతం సివో-2, నైట్రోజన్, కార్బన్ డయాక్సైడ్ వాయువులను లోపలికి పంపిస్తున్నారు. లోపల ఫైర్, విషవాయువులు తగ్గితే తిరిగి 15 రోజుల తర్వాత తెరిచే అవకాశం ఉంది. ఇప్పటికే 142 హైడ్రాలిక్ చాక్ లు ఇందులో ఉండగా ఇప్పటికే 10 హైడ్రాలిక్ చాక్ లు మాత్రమే జెమ్ కో కంపెనీ వారు తొలగించారు.




## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య, వీణవంక**

శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలను వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం గ్రామంలోని ప్రధాన కూడలిలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ప్రతిష్టా కోసం భూమి పూజ చేయడం జరిగింది. విగ్రహ నిర్మాణ దాతగా పంజాల సుగుణ రాములు గౌడ్ వ్యవహరించి అందజేయనున్నారు. ఆయనకు గ్రామ గౌడ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో గౌడ కులస్తులందరూ ఏకతాటి పైకి వచ్చి సర్వాయి పాపన్న జయంతి వేడుకల మయంతో ఘనంగా నిర్వహించుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపర్తి రవి, నాయకులు పంజాల సతీష్ గౌడ్, చేపూరి రాజు, రవి, శ్రీనివాస్, మోహన్, దిలీప్, వేణు, బిక్షపతి గౌడ్, కులస్తులు గోపాల్, శంకరయ్య, సంపత్, రాములు, సమ్మయ్య, రాపర్తి శ్రీనివాస్, నాగార్జున, అఖిల్, అనిల్, అరవింద్, కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, రాపర్తి కొండల్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యువత నేతాజీ అడుగు జాడల్లో నడవాలి

### - బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అహింస వాదంతోనే కాకుండా సాయుధ పోరాటంతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన మహనీ యుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. వారి అడుగుజాడల్లో యువత నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోలా కృష్ణ సామి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, అందం నర్సయ్య, బోనాల శివ, మల్లేశం, రేగుల శ్రీకాంత్, రేగుల రాజ్యుమార్, దేవరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పరివాహక ప్రాంతాలను పరిశీలించిన పోలీసు అధికారులు

**సూర్య, రాయికల్**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జగన్నాథ్ పూర్ గ్రామ శివారు గోదావరి నది తీరం లో గల మురళీధర గోదాముము ను,గోదావరి నది ప్రవాహం ను జగిత్యాల(రూరల్) సి.ఐ.సుధాకర్, రాయికల్ ఎస్సై సుదీర్ రావు పరిశీలించారు. అనంతరం బోర్న పల్లి గ్రామం లోని నాయకపుగూడెం ప్రజలతో కలిసి వరద ప్రభావం నుండి ఏ విధంగా సంరక్షించుకోవాలని అవగాహన కల్పించారు.వీరి వెంట ఎంపీడీవో రాయికల్ ఎంపిడిఒ బి.చిరంజీవి,జగన్నాథపూర్ మాజీ సర్పంచ్ ఆత్రంబీర్ష తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడీల జోలికి వెళ్తే ఖబర్దార్

### - మార్వాడీలు ఈ దేశ పౌరులు - ఈ దేశం లో ఎక్కడైనా నివసించే హక్కు మార్వాడీలకు ఉంది

### - రోహింగ్యాల గురించి మాట్లాడే దమ్ము ఉందా - బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి

**సూర్య , ఇల్లందకుంట**

ఈ మధ్యకాలంలో ఇద్దరు మనుషుల మధ్యన జరిగిన గొడవని రెండు వర్గాల మధ్య గొడవగా చిత్రీకరించి మార్వాడీ గొబ్యాక్ అనీ హిందూ సమాజాన్ని వర్గాలుగా చీల్చే ప్రయత్నం జరుగుతుందని బీజేపీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటివి తెలంగాణకే కాదు దేశానికి కూడా మంచిది కాదని , మార్వాడీలు తెలంగాణ సమాజంలో భాగంగా కలిసి పోయారన్నారు. రాజ్యాంగం ప్రకారం ఈ దేశ పౌరులు దేశంలో ఎక్కడైనా నివసించే హక్కు అలాగే నచ్చిన వ్యాపారం చేసుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందని అన్నారు. ఈరోజు కొత్తగా మార్వాడి గో బ్యాక్ అనే నినాదం తెలంగాణ సమాజానికి చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా ఉందన్నారు. కొంత మంది తమ రాజకీయ స్వార్థం కోసం ప్రజల మధ్యలో గొడవలు పెట్టి హిందూ సమాజాన్ని వర్గాలుగా చీల్చి పైశాచిక ఆనందం పొందాలని ఇదంతా చేస్తున్నారన్నారు. కోమటోళ్ళ సామాజిక స్మగ్లర్లు అని మాట్లాడి పుస్తకాలు రాసిన వల్లే ఈరోజు మార్వాడీలను నిందిస్తూ వాళ్లని చెడుగా చూసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అసలు ఇద్దరు వ్యక్తుల మధ్యలో జరిగిన గొడవని అంతటితో వదిలేయకుండా సమాజంలో కల్లోలం సృష్టిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలు మహారాష్ట్ర గుజరాత్ అలాగే రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో అక్కడ వ్యాపారాలు చేసుకోవడం లేదా? అదే కూలి పనులు చేసుకోవటం లేదా? అదే విధంగా మార్వాడిలు ఇక్కడ వ్యాపారం చేసుకుంటే తప్పేంటి? మార్వాడిలు మన వాళ్ళను వ్యాపారంలోకి రావొద్దని అంటున్నారా? లేదు కదా అలాంటప్పుడు ఇబ్బంది ఏముందని అన్నారు. మన వాళ్ళు వ్యాపారం పెట్టి వారికంటే క్వాలిటీ మెంటనెన్స్ చేయండి వారికంటే రూపాయి తగ్గియండి, అంతే కాని మార్వాడి గోబ్యాక్ అనడం పొరపాటన్నారు. అదే హిందూ సమాజం కులవృత్తులుగా భావించే మంగలి, ఆరెకటిక, చెప్పుల వ్యాపారం,వంటివృత్తులకు ఈరోజు అదే బంగ్లాదేశ్ నుంచి మయన్మార్ నుంచి వచ్చిన రోహింగ్యాలు చేసుకోవడం లేదా వాళ్లను ఎదురించే దమ్ము మీకు ఉందా? అని అన్నారు. హిందూ సమాజంలో ఈ రకంగా వివక్షని సృష్టిస్తున్న వాళ్లను వదలబోమని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు

### - కేక్ కట్ చేసిన ఎస్ఐ వంశీకృష్ణ

**సూర్య, గంగాధర**

గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను గౌడ సంఘాల నాయకులు,గౌడ కులస్తులు, బహుజన సంఘాల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి స్థానిక ఎస్సై బి వంశీకృష్ణ పూలమాలవేసి కేక్ కట్ చేసి పనులు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన గౌడ నాయకులు బహుజన నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లా డుతూ బహుజనుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన త్యాగాలను స్మరించుకుని అతని జయంతి వేడుకలను ప్రతి ఏటా ఘనంగా నిర్వహించుకోవాలని సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుల కొరకు చేసిన పోరాటాలు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షుడు ఆదిపెల్లి శ్రీనివాస్ గౌడ్,వివిధ గ్రామాల నుండి వచ్చిన గౌడ నాయకులు కరబూజ తిరుపతి గౌడ్, దూలం కళ్యాణ్ గౌడ్, దూలం వీరేశం గౌడ్, దూలం శంకర్ గౌడ్, పంజాల రాఘవులు గౌడ్, మంద వేణుగోపాల్ గౌడ్, పంజాల ప్రశాంత్ గౌడ్,దూలం రుద్ర గౌడ్, పంజాల రమేష్ గౌడ్, మల్లుపురం రాజేశం గౌడ్, రాకేష్ గౌడ్, దూలం అనిల్ గౌడ్, ఉత్కం సత్తయ్య గౌడ్, దూలం శ్రీనివాస్ గౌడ్, వైద భూపతి పలువురు గౌడ కులస్తులు, బహుజనులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ

**సూర్య, మల్యాల**



మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన సంత లక్ష్మి ఇటీవల ప్రమాదవశాత్తు బావిలో జారి పడి మృతిచెందగా సోమవారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు అలాగే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి వెంట ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి , నాయకులు సామల దేవరాజం, గుర్రం మల్లేశం గౌడ్ , సంత మోహన్ రెడ్డి ,కాటిపల్లి స్వామి రెడ్డి, పంజాల శ్రీనివాస్ గౌడ్ లు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన పూరెళ్ల రమ సోమవారం అనారోగ్య ంతో మరణించారు. విష యం తెలుసుకున్న రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటా హుటిన వెళ్లి మృతి పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి, నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం నిమిత్తం మృతురాలి కుమారులు వెంకటేష్, సాగర్ లకు 2000 రూపాయలను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య వెంట గట్టు సమ్మయ్య, గట్టు కుమార్, ఉయ్యాల రాజు, కాటుకొజ్వుల సంపత్, ఎలబాక సతీష్, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

## భాష సామర్థ్యాలను పెంచే విధంగా అభ్యసన సామాగ్రిని తయారు చేయాలి.

### - సారంగపూర్ ఎంపీడీవో గంగాధర్ .

**సూర్య, సారంగాపూర్**



విద్యార్థుల భాషా సామర్థ్యాలను పెంచే విధంగా అభ్యసన సామాగ్రిని తయారు చేయాలని ఎంపీడీవో చౌదారపు గంగాధర్, మండల విద్యాధికారి కిషోర్ అన్నారు. సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం టిఎల్ఎం మేళాను నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులలో జ్ఞానాన్ని సమర్థవంతంగా అభివృద్ధి సామర్థ్యాలను తయారు చేయాలన్నారు. ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాల నుండి ఉత్తమమైన అభ్యసన సామాగ్రి ని తయారుచేసిన పదిమంది ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ టి ఎల్ ఎం మేళా నందు మండలంలోని ప్రతి ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యా యులు నాలుగు సబ్జెక్టులలో టిఎల్ఎ o లను తయారుచేసి కార్యక్రమంలో పాల్గొన్నట్లు వివరించారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, అచ్యుత రెడ్డి, శంకరయ్య , మండ లోజు వేణుగోపాల్ ,గోవర్ధన ప్రసాద్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బహుజన ముద్దుబిడ్డ సర్వాయి పాపన్న.

## - మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



సామాన్య కల్లు గీత కుటుంబంలో జన్మించి నాటి మొఘల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించి, గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన అసామాన్యుడు మన బహుజనుల ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 3 75వ జయంతి వేడుకలను మండలంలోని ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గ్రామ శాఖ అధ్యక్షులు భూషనవేన లక్ష్మణ్ గౌడ్, గంగారంలో అధ్యక్షులు మేడి అశోక్ గౌడ్, పెక్కడపల్లి లో అధ్యక్షుడు వీరగోని సదయ్య గౌడ్, మీర్జంపేటలో మూల వెంకటేష్ గౌడ్ ల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ సామాజిక సమానత్వం బహుజనులకు రాజ్యాధికారమే ధ్యేయంగా పోరాటాలు సాగించిన ఘనత సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు దక్కుతుందన్నారు. ఆనాటి మొఘల్ చక్రవర్తుల నిరంకుశ పాలనను, స్థానిక జమిందారులు, జాగీర్ దారులు, దేశ్ ముఖ్ లు, భూస్వాముల దోపిడీని, దౌర్జన్యాలను ఎదిరించాడన్నారు. ఒక్కనితో ప్రారంభమైన సర్దార్ పాపన్న పోరాటం సబ్బండ కులాల పీడిత ప్రజలను సమీ కరించుకొని సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని.. గెరిల్లా పోరాటాలు చేస్తూ తన స్వస్థలం ఖిలాషాపూర్ రాజధానిగా పాలన సాగించాడన్నారు. పెగడపల్లి లో పాల్గొన్న మాజీ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి లు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించడానికి బహుజనులంతా ముందుకు రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన సదయ్య, నాయకులు ఎండి మునీర్, బంగారు రమేష్, మాదాసి సతీష్, అరెల్లి రమేష్, పోశాల సదానందం గౌడ్,సబ్బని రాజమల్లు, పొట్యాల మొండయ్య, గోపగోని రాజయ్య గౌడ్, బొంగోని శ్రీనివాస్, గోపగోని శ్రీనివాస్, పాలకుర్తి పరశురాములు, తాళ్ల పెల్లి శ్రీనివాస్, మేడి దేవేందర్ గౌడ్, కొక్కిస దేవేందర్ గౌడ్, రేకుల రఘు, వీరగోని రమేష్ గౌడ్, తిప్పరి కుమార్ గౌడ్. ముంజాల శ్రీనివాస్, సోన్నాయి టెంకం శివరామకృష్ణ, ఎనగంటి రవి, ద్యాగేటి రామచంద్రం, తాండ్ర సురేష్, జక్కే విష్ణు గౌడ్,మెట్టు శ్రీశైలం, నారాయణ, శ్యామ్ ,సురేష్ ఆయా పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## రామగిరి, సింగరేణి లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో, సింగరేణి ఆర్జీ-3, అడ్రియాల డివిజన్ ఆధ్వర్యంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆర్జీ-3, ఏపీఏ ఏరియా గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీ లోని మార్కెట్ సెంటర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, బుడిగె క్రాంతి, సత్యనారాయణ గౌడ్, వేముల రవిశంకర్, తీగల కుమారస్వామి, రాజ్ కుమార్, ముత్యం శంకర్, తదితరులు పాల్గొన్నారు. రత్నాపూర్ లో జరిగిన జయంతి లో ముక్కెర ఓదెలు, పబ్బ రాజమొగిలి, కెక్కర్ల చిన్న సమ్మయ్య, జంగేటి కుమార్, ముక్కెర చిన్న గౌడ్, కెక్కర్ల రమేష్, కెక్కర్ల సారయ్య, తదితరులు పాల్గొన్నారు. సెంటినరీ కాలనీ లోని జరిగిన జయంతి కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, రామగిరి మండల గౌడ సంఘం ప్రెసిడెంట్ మల్యాల మోహన్ గౌడ్, మల్యాల శ్రీనివాస్ గౌడ్ ,కలవచర్ల గౌడ సంఘం ప్రెసిడెంట్ కాట రాజేందర్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ ముత్యం సతీష్ గౌడ్,మండల కార్యదర్శి పోలంపల్లి మల్లయ్య గౌడ్, గౌడ సంఘం సభ్యులు నాలం రవి గౌడ్ ,వేగోళపు అరవింద్ గౌడ్ ,గొట్టముక్కల మల్లేష్,పూరేళ్ళ అనిల్ గౌడ్,బోనగొని శీను ,కాట శంకర్ గౌడ్ ,పడాల శ్రీను,బూరుగు రమేష్,మెడగొని వెంకటేష్,పడాల మొగిలి,వేగోళపు లచ్చన్న,ముత్యం రాజయ్య మరియు వివిధ కుల సంఘాల నాయకులు మాజీ ఎంపిటిసి కొట్టే సందీప్ మెల్మూరి శ్రీనివాస్, కాపరబోయిన భాస్కర్, ఆసం తిరుపతి ,జనగాం రవి ,శ్రీధర్,సైండ్ల సత్యనారాయణ,జాపత్ శేఖర్,బొంకురి పోశం ,సైండ్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు.

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలంలోని ధూళికట్ట, ముప్పిరి తోట గ్రామాల్లో సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం అధ్యక్షులు భూసారపు నరసయ్య గౌడ్,ఉపాధ్యక్షులు పూదరి వెంకటేశం గౌడ్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, యువత అధ్యక్షులు రంగ శ్యామ్ గౌడ్, రంగు కొమరయ్య గౌడ్, పడాల నరేష్ గౌడ్, బత్తిని లక్ష్మణ్ గౌడ్ , అమరగోని శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం పెద్దలు యువకులు గీతా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

**సూర్య మంథని**

మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి మంథని మండల కాంగ్రెస్ నాయకులు, గౌడ్ సంఘం నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు అయిలి ప్రసాద్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు మాచిడి రవితేజ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, బీసీ సెల్ మండల అధ్యక్షులు అయిలి శ్రీనివాస్, మాజీ మండల యూత్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, అజీమ్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ ఆరెల్లి కిరణ్ గౌడ్ లు సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్ల నాగరాజు, మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, రాజిరెడ్డి, గట్టయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి వరుణ్, ఎరుకల సురేష్, పోగుల సాగర్, గౌడ సంఘం నాయకులు టి.రాజు, పూదరి సమ్మయ్య గౌడ్, మాచిడి మోహన్, పోన్నం చంద్రయ్య, మాచిడి సదాశివ్, భీముని రాములు, మాచిడి లింగయ్య, కొండ్ర శ్రీనివాస్, వేగోల్లపు చిన్న శంకర్. తాటి శ్రీనివాస్, ఆరెళ్ళి మల్లయ్య, మాచిడి కిష్టయ్య, తాళ్లపల్లి సత్యనారాయణ, మాచిడి బాపు, తాటి శ్రీదర్, తాటి శంకర్, మాచిడి బాపు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా జోడాంజనేయ ఆలయ వార్షికోత్సవం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలకేంద్రంలోని స్థానిక జోడంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం సోమవారం రోజున ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి భక్తులు చందానభి షేఖం, జిల్లాడబి పూలభిషేకం నిర్వహిం చారు. అనంతరం దాతల సహకారం తో నాయకులు పులి సత్యం, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మార్త మల్లేశం, రాజూరి రవీందర్, మార్త రాజు, మార్త తిరుపతి, మద్రి శ్రీనివాస్, మద్రి రమేష్, ల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వివిధ పార్టీల నాయకులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మహా ధర్నా గోడ పత్రిక ఆవిష్కరణ.

**సూర్య సారంగపూర్**

హైదరాబాద్ నగరంలోని ఇందిరా పార్క్ వద్ద సిపిఎస్ రద్దుకు నిరసనగా వచ్చే నెల 1 న తెలంగాణ రాష్ట్ర పిఆర్టియు చేపడుతున్న మహా ధర్నా గోడపత్రికను సారంగాపూర్ ఎంపీడీవో చౌడారపు గంగాధర్ ఆవిష్కరించారు. మహాధర్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు గోవర్ధన ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముదులాకర్ ఉమేష్, ఎనకందుల గోపి, శ్రీనివాస్, తోగిటి సత్యనారాయణ ,వేణుగోపాల్, శ్రీనివాస్ ,రవీందర్, పల్లవి, శ్రీలత,, శారద, హేమలత, జోత్స్న,హిమాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కదలిన అధికారులు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో జాండీస్ వ్యాధి వ్యాప్తి చెందడం పై అధికారులు గ్రామం లో పర్యటించారు. వరంగల్ రిజీనల్ పబ్లిక్ హెల్త్ ల్యాబరేటరి అధికారి కృష్ణారావు బేతిగల్ గ్రామంలో పర్యటించి మంచి నీటి నమూనాలను తీసుకొన్నారు. ల్యాబ్ లో పరీక్షలు జరుపుతామని వెల్లడించారు. అదే విధంగా జిల్లా వైద్యాధికారి వెంకట రమణ పర్యటించి బాధితుల వివరాలు సేకరించారు. వారంరోజుల పాటు గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ విషయం పై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరా తీయగా బిజెపి జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## అపహరించిన ట్రాక్టర్ స్వాధీనం

**సూర్య, వీణవంక**



వీణవంక మండల పరిధిలోని కిష్టంపేట గ్రామానికి చెందిన కల్లేపల్లి అజయ్ కుమార్ తన ట్రాక్టర్ ను దొంగలించారని ఈనెల 15న పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం మేరకు వీణవంక ఎస్ఐ తిరుపతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా అదే గ్రామానికి చెందిన మతిస్థిమితం సరిగా లేనటువంటి బొంగోని శ్రీనివాస్ ట్రాక్టర్ ను జగిత్యాల జిల్లా ధర్మారం కు తీసుకొని వెళ్లగా పోలీసులు అతని వద్ద నుండి ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకొని బాధితుడికి అప్పగించినట్టు ఎస్ఐ తెలిపారు.

## గనులలో ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ల పాత్ర కీలకం

### - జిఎం బండి వెంకటయ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలోని గనులలో ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ల పాత్ర కీలకమని ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య అన్నారు. ఆర్జీ-2 ఏరియా ఏంవిటిసి ఆధ్వర్యంలో సింటార్స్ నందు ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ల కోసం స్ట్రక్చర్డ్ ట్రైనింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ నెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు రెండు వారాలపాటు ఆర్జీ-2 ఏరియాకు చెందిన హెడ్ ఓవర్ మెన్స్, ఓవర్ మెన్స్, మైనింగ్ సర్దార్స్, ఎలక్ట్రికల్ %a% మెకానికల్ ఫోర్ మెన్స్ కు శిక్షణ తరగతులు నిర్వహిం చడం జరుగుతుంది. ఈ శిక్షణ తరగతులకు జీఎం బండి వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గనుల్లో ప్రమాదాలు జరగకుండా రక్షణ సూత్రాలు పాటిస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించే విధంగా ఫ్రంట్ లైన్ సూపర్వైజర్ల పాత్ర ఎంతో ఉంటుందని, మారుతున్న కాలంతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు. ఈ పున:చరణ తరగతుల ద్వారా పనిలో నైపుణ్యత పెంపొందించుకునే విధంగా ఉపయోగపడుతుందని జిఎం బండి వెంకటయ్య అన్నారు. ఉద్యోగుల నిర్లక్ష్యం వల్ల గనులలో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రమాదాల నివారణకు ఎస్ఓపి, ఎస్ఎంపి లను తప్పని సరిగా అమలు చేయాలని ఆర్జీ రీజియన్ రక్షణ జిఎంఎస్.మధుసూదన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం ఏం.రాముడు, ఏరియా రక్షణాధికారి సంతోష్ కుమార్, ఎంవిటిసి ట్రైనింగ్ మేనేజర్ సుభాష్, అసిస్టెంట్ ట్రైనింగ్ మేనేజర్ విశ్వనాథరెడ్డి, శిక్షణకు వచ్చిన ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడులు

**- 07 మంది అరెస్ట్ - నగదు 1360/- రూపాయలు, రెండు ద్విచక్ర వాహనం, 08 మొబైల్ ఫోన్స్, ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం**

**- వేములవాడ రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**

**సూర్య బోయినపల్లి**



మండల పరిధిలోని మనువాడ గ్రామంలో కొంత మంది ఒక ఇంట్లో డబ్బులు పందెం పెట్టుకుని రహస్యంగా పేకాట ఆడుతున్నారు అనే పక్కా సమాచారం మేరకు ఆధివారం రోజున రాత్రి సమయంలో పేకాట స్థావరం పై దాడి చేసి పేకాట ఆడుతున్న 07 మంది వ్యక్తులను పట్టు కుని వారి వద్ద నుండి 1360/-రూపాయల నగదు, 08 మొబైల్ ఫోన్స్,రెండు ద్విచక్ర వాహనలు, ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనం చేసుకొని వారి పై కేసు నమోదు చేయడం జరిగిందని సి.ఐ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా సి.ఐ మాట్లా డుతూ సులభ సంపాదనకు అలవాటుపడి కొంత మంది ఈ విధంగా చెడు వ్యసనాలకు అలవాటు పడి చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతు ఆభరణాలు, వాహానాలను తాకట్టు పెడుతూ కుటుంబాలను సర్వనాశనం చేసుకుంటున్నా, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నిత్యం పోలీస్ ల ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిరహిస్తామని ఎవరైన, గ్యాంబ్లింగ్, బెట్టింగులకు కానీ, పేకాట వంటి జూదాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంట మని హెచ్చరించారు. మీ ప్రాంతంలో ఇటువం టివి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నవి తెలిస్తే వెంటనే సంబంధిత పోలీస్ వారికి లేదా డయల్100కి సమాచారం ఇవ్వాలని, సమా చారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు.

## భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ వర్ధంతి

**సూర్య జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద సోమవారం భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశినాదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,జిల్లా ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు, కిషన్ సంఘ జిల్లా అధ్యక్షులు గంద్ర ప్రసాద్ రావు,చిట్ల గంగాధర్, నరెందుల శ్రీనివాస్,వేముల దేవరజం,ఎడమల వెంకట్ రెడ్డి, బండారి మల్లికార్జున్, గదసు భూమన్న,కొత్తకొండ బలాన్న,బొందుకురి శ్రీనివాస్,గంగాధర్,వాసాల రమణ,వీరన్న బేతి రాజి రెడ్డి, విటల్ తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**- పండగ సాయన్న విగ్రహానికి భూమి పూజ**

**సూర్య చందుర్తి**



బహుజన వీరుడు సర్దార్ పాపన్న గౌడ్, ముదిరాజ్‌ల ఆరాధ్యుడు పండుగ సాయన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు చోక్కల రాము, విగ్రహ దాత ఎన్నారై మోతె బాబు అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో సర్దార్ పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా పాపన్న గౌడ్, పండగ సాయన్న విగ్రహానికి భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహం ఏర్పాటు కోసం ఎన్నారై మోతే బాబు ముందుకు వచ్చాడు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్, పండగ సాయన్న సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్,మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య, ముదిరాజ్ మండల అధ్యక్షుడు తుపాకుల రవి, నాయకులు గోట్టే ప్రభాకర్, పులి సత్యం, నాగం కుమార్, మేకల గణేష్, సిరికొండ శ్రీనివాస్, కత్తి తిరుపతి, పిట్టల బాబు,దారం చంద్రం, పులి నారాయణ, బాణాల రవీందర్ రెడ్డి, పట్టిమళ్ళ రవి, పిట్టల బాబు, పులి నరేష్,తుపాకుల రవి, మట్కా దేవయ్య, పళ్ళ తిరుపతి, గామ కళ్యాణ్ సాగర్ పాల్గొన్నారు.

## చందుర్తిలో తిరుమల సెలూన్ ప్రారంభం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో ఓరగంటి తిరుపతికి చెందిన నూతన తిరుమల సెలూన్ ను సోమవారం గ్రామ పుర ప్రముఖులు కలిసి నూతన సెలూన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, దారం రామచంద్రం, తిప్పని శ్రీనివాస్,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ అజీమ్, బ్యాంకు తిరుపతి,మోతే బాబు, ఓరుగంటి విజయ్, యువకులుతదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**- చిత్ర పటానికి నివాళులు అర్పించిన గౌడ సంఘం నేతలు**

**సూర్య గంభీరావుపేట**



సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద గౌడ సంఘం నేతలు ఘనంగా నిర్వహించారు. సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను అనుగుణంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు చేరాల వెంకటస్వామి గౌడ్, నాయకులు పాపగారి వెంకటస్వామి గౌడ్, పాప గారి శ్రీనివాస్ గౌడ్, బంగ్లా రాజు గౌడ్, బంగ్లా సుదర్శన్ గౌడ్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణాపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**సూర్య, హుజురాబాద్**




ప్రస్తుతం జరుగుతున్న అక్రమ రవాణా పై సోమవారం హుజురాబాద్ పట్టణంలోని కాకతీయ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో అక్రమ రవాణా యూనిట్ ఇంచార్జి ఎస్ఐ సురేందర్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని, మండలంలో ఏహెచ్టియు మానవులను అక్రమంగా తరలించడం గురించి, సెక్సువల్ హరస్ మెంట్, భిక్షాటన చేయించడం, పిల్లలతో లేబర్ పనులు చేయించడం, అవయవాల దోపిడి, చైల్డ్ మ్యారేజ్, సైబర్ నేరాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ అవగాహన సదస్సులో కాకతీయ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వేణు మాధవ్, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వర్ రెడ్డి, ఏహెచ్టియు సిబ్బంది ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, మధు పాల్గొన్నారు.

## సింగరేణి రక్షణ విజేతలకు ఈ నెల 30న బహుమతులు ప్రదానోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో రక్షణ విజేతలుగా నిలిచిన గనులకు, ఓపెన్ కాస్ట్ లకు, అధికారులకు ఈ నెల 30వ తేదీన బహుమతుల ప్రధానోత్సవం చేయనున్నారు. సింగరేణిలో 55వ రక్షణ పక్షోత్సవాలు-2023 కి సంబంధించి 9.12.2024 నుంచి 21.12.2024 వరకు సింగరేణి వ్యాప్తంగా అధికారులు కమిటీలుగా ఏర్పడి రక్షణ చర్యలను పరిశీలించారు. వీటికి సంబంధించి బహుమతులను ప్రకటించారు. శ్రీరాంపూర్ డివిజన్ కి 18 బహుమతులు, ఎస్టీపిపి కి ఒకటి, మందమర్రి కి నాలుగు, బెల్లంపల్లి కి 5, ఆర్జీ-1 కి 10, ఆర్జీ-2 కు 5, ఆర్జీ-3, అడ్రియాల కు నాలుగు, భూపాలపల్లి కి 10, మణుగూరు కు ఆరు, ఎల్లందు కు ఆరు, కొత్తగూడెం డివిజన్ కు ఆరు, కొత్తగూడెం కార్పొరేట్ కు నాలుగు బహుమతుల చొప్పున మొత్తం 79 బహుమతులను వివిధ విభాగాల్లో యాజమాన్యం ప్రకటించింది. ఈ నెల 30వ తేదీన శ్రీరాంపూర్ డివిజన్ లో బహుమతుల ప్రధానోత్సవం జరుగనుందని సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి విజ్ఞాన యాత్ర

**సూర్య ఇబ్రహీంపట్నం**



వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇబ్రహీంపట్నం నుండి విజ్ఞాన యాత్రపై ఇతర మార్కెట్లను సందర్శించి ఇతర మార్కెట్లలో రైతులకు ఎటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు తెలుసుకొని ఇబ్రహీంపట్నం మార్కెట్ యార్డును అభివృద్ధి చేయుటకు మార్కెట్ కమిటీ పాలకవర్గం విజ్ఞాన యాత్రపై సోమవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ లాతూర్ మహారాష్ట్ర నందు సందర్శించడం జరిగింది. ముఖ్యంగా ఈ లాతూర్ మార్కెట్ యార్డ్ నందు రైతులకు సంబంధించిన సోయాబీన్, కందులు పంటను కొనుగోలు చేయడం జరుగుతుందని మార్కెట్ కమిటీ సెక్రటరీ సతీష్ ఘోష్ తెలిపారు. ఈ విజ్ఞాన యాత్ర నందు మార్కెట్ కమిటీ అధ్యక్షులు బోరిగం రాజు, ఉపాధ్యక్షులు ఎలాల వెంకటరెడ్డి, పాలకవర్గ సభ్యులు మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టీపీసీసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ చిత్రపటాలకు స్థానిక నాయకులు, గౌడ సంఘం సభ్యులు పాలాభిషేకం చేశారు, బహుజన వీరుడు సర్దార్ పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తామని ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో పాలభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అణచివేతకు గురవుతున్న సర్దార్ పాపన్న గౌడ్ జయంతి,వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ నాయకులు గోట్టే ప్రభాకర్,పులి సత్యం,మ్యాకల గణేష్, మోతే బాబు,కత్తి తిరుపతి,చోక్కల రాము,తుపాకుల రవి,పిట్టల బాబు,బాణాల రవీందర్ రెడ్డి, వట్టి మల్ల రవి,నీరటి ప్రసాద్ పులి నరేష్, పులి నారాయణ,మోతే బాబు, మర్రి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి భోధనాభ్యసన సామాగ్రి టిఎల్ఎం మేళా

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల మండల స్థాయి భోధనాభ్యాసన స్థాయి టి ఎల్, మేళ ప్రాథమిక పాఠశాల గడి నందు జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాల నుండి తెలుగు,ఇంగ్లీష్, గణిత,సామాన్య శాస్త్ర ప్రదర్శన వస్తువులు,ఇసీఓ ఫ్రెండ్లీ, ,ప్రకృతి,పరిసరాలు,నిత్య జీవితంలో ఉపయోగకరమైన ప్రదర్శన లు చాలా చక్కగా,ఆకర్షణీయంగా ఉన్నాయని తెలిపారు. ప్రదర్శనలో సుమారు వంద కు పైగా ప్రదర్శనలు ప్రదర్శించారు. ఉత్తమ మైన 10 ప్రదర్శనలను జిల్లా స్థాయి పోటీలకు పంపుతామని మండల విద్యాధికారి గంగుల నరేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నల్ల భూమయ్య,సి హెచ్. క్రిష్ణ మోహన్ రావు,ఎ శ్రీనివాస్, గడి క పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు,సి.ఆర్.పిలు పి.గంగాధర్,ఎ.దేవేందర్,ఎ.జ్యోతి,సత్యనారాయణరావు,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు

**సూర్య ఎలిగేడు**

ఎలిగేడు మండలానికి రాయితీపై వ్యవసాయ పనిముట్ల మంజూరు చేసిం దని ఏవో ఉమాపతి తెలిపారు. అవసరం ఉన్న రైతులు ఈనెల 23 లోగా ఎలిగేడు వ్యవసాయ అధికారి కార్యాలయం నందు దరఖాస్తులను అంద జేయాలన్నారు. మండలానికి వ్యవసాయ పనిముట్లు బ్యాటరీ స్ప్రేయర్ 104, రోటవేటర్ 6 ,పవర్ టిల్లర్ 1, బ్రష్ కట్టర్ 2, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ 1,స్ట్రాబెలర్ ( గడ్డి కట్టలు చుట్టే యంత్రము) 1, తైవాన్ స్ప్రేయర్ 21,కల్టివేటర్/ కేజీ వీల్ 6 ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రైతులు పట్టాదారు పాసుబుక్కు, ఆధార్ కార్డు, దరఖాస్తు ఫామ్,ఫోటోతో, కుటుంబ వ్యవసాయ భూమి ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని తెలిపారు. సన్న,చిన్న కారు రైతులు, మహిళా రైతులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని చెప్పారు.

# సమయ పాలన పాటిస్తే సంస్థ అభివృద్ధి చెందుతుంది

**- ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సమయ పాలన పాటిస్తే సంస్థ అభివృద్ధి చెందుతుందని రామగుండం -3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలలో భాగంగా ఆర్జీ-3 & ఏ.పీ.ఏ ఏరియా జీఎం కార్యాలయ ఉద్యోగులకు సోమవారం నాడు మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం నిర్వహించి సంస్థ స్థితిగతులతో పాటు, ఏరియా ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన కల్పించి, ఉద్యోగుల కోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది. ఈ సమావేశానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు హాజరై ఉద్యోగులందరికీ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ, అంకిత భావంతో పని చేసి, పని గంటలను వృధా చేయకుండా విధులు నిర్వహించాలని అన్నారు. జీఎం కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత కు ప్రత్యక్షంగా సంబంధం లేకపోయినా పరోక్షంగా సంబంధం ఉంటుందని, గనుల కార్యకలాపాలకు సంబంధించి దిశా నిర్దేశం జి.యం. కార్యాలయంలోని వివిధ విభాగాల ద్వారా జరుగుతుందని, కావున హెూదాకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో కూడిన విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, కావున ఉద్యోగులందరూ దీనిని గమనించి, సమిష్టి కృషితో నాణ్యత, ఉత్పత్తి, ఉత్పాదకత పెంచుతూ సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. భవిష్యత్తులో కంపెనీ లక్ష్యాలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికపై అవగాహన కల్పించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రూపొందించే ప్రణాళికలకు అనుగుణంగా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. సంస్థ పై వినియోగదారుడు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూడటం మనందరి బాధ్యత అని అన్నారు. తదుపరి సంస్థ అభివృద్ధికి సంబంధించి హాజరైన ఉద్యోగుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం యం.రామ్మోహన్, ఐఈడీ డిజిఎం కె.చంద్ర శేఖర్, ఫైనాన్స్ డిజిఎం సి.జె.సురేఖ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య, ఎలిగేడు**



సుల్తాన్‌పూర్ జడ్‌పి హైస్కూల్‌లో 2012-13 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. సాంస్కృతిక, ఆటలు,పాటల కార్యక్రమాలు నిర్వహించారు. పాత జ్ఞాపకాలను స్మరించుకొని స్నేహ బంధాన్ని గుర్తు చేసుకున్నారు. గురువులను సన్మానించి ఆశీర్వాదాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అర్చనపల్లి వెంకటేశ్వర రావు ఆనాటి ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు, అల్తాఫ్ అహ్మద్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ లక్ష్మణ్, లక్ష్మణ్ కుమార్, రవి, శంకరయ్య, పవన్ సింగ్, బాల్ రెడ్డి,సద్గుణం ఆనాటి విద్యార్థులు ముద్రవేణి శేఖర్ , జాతర నరేష్, శేఖర్, పవన్, శీను, మహేష్,బాలు,శ్రీపాల్, సాయి కిరణ్, శ్రావణ్ రోహిత్, హరీష్,ఎస్ సాయి కిరణ్, అనిల్, వంశీ, శ్రీనివాస్, ఎం నరేష్, సమత, ప్రియాంక,శిరీష,ప్రణీత, సాయి ప్రసన్న,వనజ, శృతి, రజిత, సాయి రూపా,జాన్సీ,పుష్ప,దివ్య,మేరీ,మమత పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో ఏర్పాట్లపై ఈవో రాధాబాయి సమీక్ష

**సూర్య, వేములవాడ**



వేములవాడలోని ప్రసిద్ధ శ్రీ రాజ రాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రావణమాసం చివరి సోమ వారం సందర్భంగా భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో శ్రీమతి రాధాబాయి స్వయంగా వివిధ ఏర్పాట్లను సమీక్షించారు. ఆలయ పరిధిలోని కోడెల క్యూలైన్లు, బ్రేక్ దర్శన్ క్యూలైన్లు, ఉచిత దర్శనం క్యూలైన్లు, ధర్మగుండం, ఓపెన్ స్లాబ్ వంటి ప్రాంతాలను పరిశీలించారు. భక్తులకు సౌకర్యంగా ఏర్పాట్లు ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈవో వెంట ఆలయ సహాయక నిర్వాహణాధికారి బ్రహ్మన్న, శ్రీనివాస్ ఎస్పీఎఫ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశభక్తికి నిదర్శనం నేతాజీ

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సందర్భంగా ప్రభు త్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళులు అర్పించారు. వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

**సూర్య, రాయికల్**



మండలం లోని అయోధ్య గ్రామానికి చెందిన ఎడ్మల కొండల రెడ్డి యొక్క కుమారుడు ఐన ఎడ్మల శ్రీ సాహిత్ (23) సం.లు అను వ్యక్తి డిగ్రీ చదువుతూ కొన్ని సబ్జెక్టులు ఫెయిల్ అవడంతో హైదరాబాదులో ఉండి డిగ్రీ పూర్తి చేయుటకు కోచింగ్ తీసుకుంటున్నాడు. అట్టి క్రమంలో తేదీ 17 రోజున ఉదయం 11 గంటలకు ఇంట్లో వారికి ఎవరికీ చెప్పకుండా హైదరాబాద్ నుంచి ఇంటికి వచ్చినందున తల్లిదండ్రులు చదువు విషయంలో అలాగే చెప్పకుండా ఎందుకు ఇంటికి వచ్చినావు రేపు మేమే హైదరాబాద్ వచ్చేవారం కదా! అని మందలించడంతో తీవ్ర ఉద్రేకంతో మనస్థాపానికి లోనై ఇంటిలోని పంటకు పిచికారీ చేయుటకు అంతకుముందే తెచ్చిన పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లడం తో కుటుంబ సభ్యులు గమనించి హాస్పిటల్‌కి తరలించగా చికిత్స పొందుతూ మరణించినాడు. ఇట్టి సంఘటనపై ఎడ్మల కొండల్ రెడ్డి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయికల్ ఎస్ ఐ సుధీర్ రావు తెలిపారు.

## ఎగువ మానేరు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- గొర్రెలు మేకలు, పశువుల కాపర్లు జాగ్రత్తలు వహించాలి**

**- తహసిల్దార్ మారుతి రెడ్డి**

**సూర్య, గంభీరావుపేట**



ఎగువ మానేరు ప్రాజెక్టు పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ మారుతి రెడ్డి సూచించారు. సోమవారం ఎగువ మానేరు జలాశయాన్ని సందర్శించి ఎగువనుంచి వస్తున్న ఇన్ ఫ్లోను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎగువన పాల్వంచ వాగు కూడవెల్లి వాగు ద్వారా మానేరు జలాశయంలోకి భారీగా 1080 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని , సోమవారం రాత్రి మత్తడి దుంకె అవకాశం ఉన్నందున రైతులు గొర్రెల కాపరులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. మానేరు వాగు ప్రాంతంలో పశువులను గొర్రెలను ఉంచరాదని రైతులు రాత్రివేళలో పొలాల వద్దకు వెళ్లొద్దని, తప్పకుండా వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు పాటించాలని తహసిల్దార్ మారుతి రెడ్డి పేర్కొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

మాతా రిసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద సౌజన్యంతో ఈ నెల 20వ తేదీ 8 ఇంక్లైన్ కాలనీలోని సిఐఆర్ క్లబ్ నందు ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డిజిఎం (పర్సనల్) & అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు సిఐఆర్ క్లబ్ నందు ఆయుర్వేద నిపుణులు డాక్టర్ విశ్వనాథ మహర్షి ఉచిత వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. కావున ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామాల ప్రజలు ఆయుర్వేద వైద్య శిభిరంను వినియోగించుకోవాలని కోరారు.

## గోదారమ్మకు పూజలు నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల ప్రతినిధి**



ఉత్తర తెలంగాణ ప్రాంతానికి వర ప్రధాయిని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు సోమవారం గోదారమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎగువన మహారాష్ట్రలో భారీ వర్షాలు కురవడం గోదావరి నది ఉధృత ప్రవాహంతో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నిండుకుండలా మారింది దీంతో వరద గేట్లు ఎత్తి నీటిని దిగువ ప్రాంతానికి వదిలారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పోచంపడ్ లోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు వద్ద గోదావరి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, మెట్టుపల్లి కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,పెరుమళ్ళ సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేశం గౌడ్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,హాఫీజ్, శ్రీనివాస్,కొమిరెడ్డి లింగారెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వర్షాలకు కూలిన రెండు ఇండ్లు తప్పిన పెను ప్రమాదం

**- కూలిన ఇండ్లను సందర్శించిన జువ్వాడి నర్సింగ్ రావు**

**కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల పట్టణ బండపల్లి 30 వార్డులో గత కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన రెండు ఇండ్లు కూలిపోయాయి ఇంటి యజమానులు ఎండి అమిరుద్దీన్, ఎండి లతీఫ్ అప్రమత్తంగా ఉండడం వలన ప్రమాదం తప్పింది అట్టి కూలిన ఇండ్లను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు,తహసిల్దార్ కృష్ణమోహన్, కమిషనర్ రవీందర్ లతో కలిసి సందర్శించారు. తక్షణ ఆర్థిక సహాయాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అందజేశారు. అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటామని ప్రభుత్వం ద్వారా తక్షణ సహాయం కింద 1 లక్ష 20 వేలు అందజేయాలని తాహాసిల్దార్,కమిషనర్ లను కోరారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావుతో పాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 52 కుటుంబాలకు జేఎన్టీయూ కళాశాల వద్ద భూమిని కేటాయించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సింగరేణి ప్రభావిత గ్రామమైన పెద్దంపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ప్రజాభిప్రాయ సేకరణ గ్రామ సభ మంథని ఆర్డీవో సురేష్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఎకరా 12 గుంటలు (1.12) భూమిలో 52 ఇండ్ల సంబంధించి నిర్వాసితుల ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, పునరావాసం, పున ఉపాధి కల్పనపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ చింతపట్ల నాగరాజు మాట్లాడుతూ 52 కుటుంబాల సంబంధించి ఆర్అండ్ఆర్ పునరావసం పన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల సెంటనరీ కాలనీ వకీల్ పల్లె ఫ్లాట్స్ లోకి లేక జేఎన్టీయూ కాలేజీ వద్ద గల భూమిని కేటాయించాలని, లేక కమాన్పూర్ మండలం పెంచికల్ పేట లో, గ్రామ వనదేవతలను తరలించిన పక్కన గల భూమిలో కేటాయించాలని, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పూర్తి అయ్యే వరకు గ్రామానికి సంబంధించి ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే పథకాలు గాని, వివిధ పథకాలు అందే విధంగా చూడాలని, అలాగే ఉపాధి కల్పించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి.సుమన్, ఎంపీడీవో బద్రి శైలజ రాణి, ఆర్ఐ రవిశంకర్, సింగరేణి అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సెంటినరీ కాలనీ క్వార్టర్ లలో దశలవారీగా మరమ్మతులు

## - ఆదర్శకాలనీ కొరకు ఉద్యోగులు పాటుపడాలి - జీఎం నరేంద్ర సుధాకరరావు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ నందు గల సింగరేణి క్వార్టర్స్ ను దశలవారీగా మరమ్మతులు చేపడుతున్నామని రామగుండం-3 ఏరియా నరేంద్ర సుధాకరరావు గారు పేర్కొన్నారు. సెంటినరీ కాలనీ నందు గల క్వార్టర్స్ పై కప్పులు, శానిటరీ, డ్రైనేజీలు, డోర్లు, ఇతర సమస్యలు మా దృష్టికి వచ్చిన వెంటనే మరమ్మతులు చేపడుతున్నామన్నారు. క్వార్టర్స్ వెనుక భాగంలో ఉన్న కాలువలు, నీటి సరఫరా, శానిటరీ లైన్ల పై అనుమతిలేని అక్రమ కట్టడాల వల్ల డ్రైనేజీ, శానిటరీ, త్రాగునీటి వ్యవస్థలు విచ్ఛిన్నమయ్యాయని, వాటిని శుభ్రం చేయడం, మరమ్మ త్తులను చేయుటలో ఇబ్బందులు ఎదురవుతున్నా యన్నారు. అలాగే ఇంటి ముందు కాలువలు మూసివేసి, ఫ్లోరింగ్ చేయడం వల్ల కూడా కాలువలు శుభ్రం చేయడంలో ఇబ్బందులు ఎదురవుతున్నా యన్నా రు. కార్మికులు, కార్మిక సంఘ నాయకులు అనుమతిలేని కట్టడాలను స్వచ్ఛందంగా తొలగిస్తే మరమ్మత్తులను త్వరితగతిన చేపడతామన్నారు. ఎస్టీ-2 క్వార్టర్స్ ఇంటి పైకప్పుల డిజైన్, వాటర్ ట్యాంకుల భారాన్ని తీసుకోలేవు. పైకప్పు పై వాటర్ ట్యాంకులు పెట్టడం వల్ల వాటి పొంగిపొర్లిన నీటి వల్ల ఇటీవల ఒక క్వార్టర్ లో సన్ షేడ్ కూలిందని తెలిపారు. పరిస్థితి విషమించకముందే సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే మరమ్మత్తులు చేపడతామ న్నారు. మరుగుదొడ్లలో డైపర్స్, శానిటరీ ప్యాడ్స్, పాలిథీన్ కవర్లు వేయడం వల్ల శానిటరీ వ్యవస్థ లో ఆటంకాలు ఏర్పడుతున్నాయన్నారు. ఇంటిలోని చెత్తను ఇంటి వెనుక భాగంలో పడవేయడం వల్ల పందుల బెడద ఉత్పన్నమవు తుందన్నారు. చెత్తను ఇంటి వెనుక భాగంలో పడేయకుండా చెత్త డబ్బా లో సేకరించి, ఇంటి ముందుకు వచ్చే సివిక్ రిక్షా లో వేయాలని సూచించారు. త్రాగునీటి సరఫరా విషయంలో చేపట్టిన చర్యల వల్ల గతంతో పోలిస్తే ఇప్పుడు పరిస్థితి మెరుగ్గా ఉందని, నీటి సరఫరాలో అంతరాయం లేకుండా పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతున్నామన్నారు. నిర్మాణాత్మక సమావేశాలలో యూనియన్ ప్రతినిధుల అభ్యర్థన మేరకు, కొన్ని క్వార్టర్లకు కలర్స్ వేసే పనులు చేపట్టామని, మరికొన్ని క్వార్టర్స్ కు టెండర్ ప్రక్రియ జరుగుతోందని, త్వరలోనే మిగతా వాటికి కూడా దశల వారీగా కలర్స్ వేయించడం జరుగుతుందని తెలిపారు. మరమ్మత్తులు చేపట్టినప్పుడు కాలనీవాసులు సివిల్ డిపార్ట్మెంట్ కు సహకరించాలని కోరారు. మన పరిసరాలను, మన కాలనీ ను పరిశుభ్రంగా ఉంచడానికి, సెంటినరీ కాలనీ ను సింగరేణిలో ఆదర్శ కాలనీ గా తీర్చిదిద్దడం కొరకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని ఆకాంక్షించారు.





# సమాజానికి అనుగుణంగా పరిజ్ఞానం పెంచుకుంటేనే పోటీ ప్రపంచంలో రాణిస్తాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

విద్యార్థులు నేర్చుకోవాలనే ఆరాటం, ఆతృత ఉంటేనే రాణిస్తారని, మారుతున్న సమాజానికి అనుగుణంగా పరిజ్ఞానం పెంచుకుంటేనే పోటీ ప్రపంచంలో రాణిస్తారని కేశోరాం ప్లాంట్ అధిపతి మందల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో కొత్తగా చేరిన నూతన విద్యార్థులకు సోమవారం ఓరియెంటేషన్ కార్యక్రమం ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా కేశోరం ప్లాంట్ అధిపతి శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అతిథులుగా పెద్దపల్లి డిసిపి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ హాజరై ప్రసంగించారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సబ్జెక్టుకు సంబంధించిన విషయ పరిజ్ఞానం ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బేసిక్ పరిజ్ఞానం తో పాటు విషయ పరిజ్ఞానం నేర్చుకోవాలని సూచించారు. నేటి కాలంలో మంచి సౌకర్యాలు ఉన్నాయని, వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పరిశ్రమకు కావలసిన నైపుణ్యాలు దొరకడం లేదన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కష్టపడితేనే ఫలితం ఉంటుందన్నారు. డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులు బాధ్యతను గుర్తెరిగి చదువుకోవాలన్నారు. గొప్పగా ఆలోచన చేయాలన్నారు. శ్రమ, కష్టం తోనే అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోగలరన్నారు. దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు విద్యార్థుల నడవడికపై కన్నేసి ఉంచాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం.ఉదయ్ కుమార్ నియమ, నిబంధనలు వివరించారు. ఇటీవల నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అతిథులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో మంథని సీఐ కె రాజు గౌడ్, రామగిరి ఎస్సై శ్రీనివాస్, టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.




# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాటం ప్రతి తరానికి స్ఫూర్తిదాయకం.

## - సుద్దాల లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి- మార్కెట్ ఛైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య

**సూర్య, కొనరావుపేట**

మొఘల్ సామ్రాజ్యానికి ఎదురీదుతూ, గోల్కొండ కోటను ఏలిన తొలి తెలంగాణ బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 375వ జయంతి వేడుకలను కోనరావుపేట మండలం సుద్దాల లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య మాట్లాడుతూ... తొలి తెలుగు బహుజన చక్రవర్తి, స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సామాజిక న్యాయం కోసం, బహుజనుల హక్కుల కోసం అలుపెరగని పోరాటయోధుడు అన్నారు. ఆయన వీరత్వం తెలుగు చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయిందని పేర్కొన్నారు. యువత ఆయన ఆలోచనలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం అధ్యక్షుడు పల్లి అంజయ్య, ఉపాధ్యక్షుడు బుర్ర రమేష్ గౌడ్, పల్లి బుచ్చి రాములు, పల్లి రఘు, పల్లి రవి, పల్లి శ్రీనివాస్, పల్లి ప్రశాంత్, బుర్ర శ్రీనివాస్, శ్రీనివాస్, కచ్చాకాయల మహేష్, భూమేష్, కనకసిద్ధిరాములు, అలువాల నాగరాజు, సింగం నరేందర్, గడుప రాములు, పల్లి బాలయ్య, వంగాల జగదీశ్ గౌడ్, అలవాల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్.

**సూర్య, చందుర్తి**



భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చందుర్తి మండలకేంద్రానికి చెందిన సిరికొండ శ్రీనివాస్ ను సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి నియమించారు. ఈ సందర్భంగా సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షుడికి రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపు దిశగా పనిచేస్తానని ఆయన అన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహిం చారు. జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో సోమ వారం నిర్వహించిన వేడుకలకు, ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ హాజరై పాపన్న చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఇంచార్జి బీసీ సంక్షేమ అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రాందాస్, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఛలో ప్రజా భవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేపీసీ పిలుపు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేపీసీ పిలుపులో భాగంగా ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఎస్ అండ్ డి, బేస్ వర్క్ షాప్ సెక్షన్ లలో జేపీసీ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్ కి జేపీసీ నాయకులు, పెద్దపల్లి ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి రాజేందర్ మాట్లాడుతూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం బ్రాంచ్ కార్యదర్శి చిప్పకుర్తి అరవింద్ లు హాజరై మాట్లాడుతూ సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను గత బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం పట్టించుకోలేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కాంట్రాక్టు కార్మికులను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరి స్తున్నాయని అన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం తమ వైఖరిని మార్చు కొని 22 జీవో ను గెజిట్ చేసి అమలు చేయాలనీ జేపీసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నెల 22వ తేదీన జరిగే ప్రజా భవన్ కార్యక్రమం లో కాంట్రాక్టు కార్మికులందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు లింగయ్య, శ్రీనివాస్, సంపత్, రమేష్, ప్రసాద్, ఇమామ్, పర్వతాలు, శ్రీధర్, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శరత్ కుమార్ కు ఘన సన్మానం

**సూర్య, వేములవాడ**

వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శరత్ కుమార్ ఉత్తమ ప్రిన్సిపాల్గా ప్రశంసా పత్రం అందుకో వడంపై కళాశాల విద్యార్థిని విద్యార్థులు, కళాశాల అధ్యా పకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ ని సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు శేఖర్, అంజయ్య, దేవయ్య, రవీందర్, మహేందర్, జై భారత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గోపి, సంతోష్, అశోక్, వెంకటేశ్వర్లు, నరసింహమూర్తి మహిళా అధ్యాపకులు స్వప్న, అరుణ, లత, మంగ, జ్యోతి మరియు కార్యాలయ సిబ్బంది సంధ్య, శ్రీధర్, రాజు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బీర్పూర్ పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా బీర్పూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిపై గ్రామానికి చెందిన బైరవేణి సత్యనారాయణ మరి కొందరు గ్రామస్థులతో కలిసి సోమవారం ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. గ్రామంలో చెత్తను సరిగా తొలగించడం లేదని, బావుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని, పశువుల కాలేబరాలు తొలగించడానికి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ పంపడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. పారిశుద్ధ్య పనులు సరిగా నిర్వహించడం లేదని, దీంతో గ్రామంలో విష జ్వరాలు పెరుగుతున్నాయన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని కోరారు.